THE ANDHRA PATRIKA, MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త,
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M. 1118 సంపుటం 38. సంచిక 126 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 6-8-1951 వెల 1 అణా.

'కాశ్మీర్‌ను మీరు ముట్టడిస్తే ప్రతిఘటించే మాట ముమ్మాటికీ నిజం'

ఎన్నికల అనంతరం సి. తరగతి రాష్ట్రాలకు పార్లమెంటరీ ప్రభుత్వం

ప్రస్తుత బిల్లును సవరించడానికి సంస్థానశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4. 'సి' తరగతికి చెందిన అన్ని రాష్ట్రాల్లోనూ, ప్రజాస్వామిక ప్రభుత్వవిధానాన్ని అమలు జరపడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. జపనరిహద్దులో ఉన్న మణిపూర్, త్రిపుర, కచ్ రాష్ట్రాలకు మాత్రం ఇది వర్తించదు.

ఇందుకు అనుగుణంగా పార్లమెంటు శీతాకాల సమావేశంలో ప్రతిపాదించబడిన బిల్లును ఉపసంహరించుకొని ప్రభుత్వం సరికొత్త బిల్లును తయారుచేసింది. తూర్పు సంస్థానాల శాఖామంత్రి శ్రీ యు. గోపాల స్వామి అయ్యంగారి అధ్యక్షతను 'సి' తరగతి రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు సమావేశమైనారు. ఈ సమావేశ ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తుంది.

ఈ కొత్త బిల్లుప్రకారం ఈరాష్ట్రాలకు శాసనసభలు, మంత్రివర్గాలు ఏర్పడతవి. ఎ, బి, రాష్ట్రాలకు గవర్నర్లు, రాజప్రముఖులు ఉన్నట్లు 'సి' తరగతి రాష్ట్రాలకు చీఫ్ కమిషనర్లుంటారు. అయితే గవర్నర్లకూ, రాజప్రముఖులకూ ఉంటున్న అధికారాలలాంటి వీరికి అవసరంగా కొన్ని రిజర్వు అధికారాలు ఉంటవి. ఢిల్లీకి సంబంధించి చీఫ్ కమిషనర్‌కు ఇంకా హెచ్చు అధికారం ఉంటుంది. మంత్రుల సమావేశాలు ఈ కమిషనర్ల అధ్యక్షతనే జరుగుతూ ఉంటవి.

ఈ నిర్ణయాలను పొందుపరస్తూ తూ'జా విలుపడిన అధికార ప్రకటన ఈ విధంగా ఉంది.

హిమాచల ప్రదేశ్, వింధ్య ప్రదేశ్, అజ్మీర్, ఢిల్లీ, భూపాల్, కూర్గు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల అనంతరం శాసనసభలు, మంత్రివర్గాలూ ఏర్పడతవి. ఈ మంత్రివర్గాలు శాసనసభకు బాధ్యత కలిగి ఉంటవి. వీరికైన 'సి' తరగతి రాష్ట్రాలన్నింట్లో అవకాశం ఉన్నంతవరకు ఆచరణ సాధ్యమైన స్వపరిపాలనను, బాధ్యతాయుతప్రభుత్వ విధానాన్ని అమలు జరపడానికి తీర్మానించుకొని తదనుగుణంగా ప్రస్తుతం 'పార్లమెంట్ విచారణలో ఉన్న బిల్లును సవరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సవరణల ప్రకారం, ఎన్నికలు పూర్తికాగానే ఎ, బి. రాష్ట్రాల్లో మాదిరిగానే 'సి' తరగతికి చెందిన ప్రతి పేర్లోన్నూ అవు రాష్ట్రాల్లోనూ శాసనసభలు, మంత్రివర్గాలూ ఏర్పడతవి.

క్రమేణీ ఈ బిల్లును, ఒక్క బిలాస్పూరు మినహాగా, మిగతా 'సి' రాష్ట్రాలకు కూడా వర్తింపచేయడానికి వీలుగా ఒక క్లాజును చేర్చారు. బిలాస్పూరు విషయంలో భాక్రా ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఏర్పడే ఆర్థిక చిక్కులే ప్రతిబంధకాలవుతవి.

ఈ రాష్ట్రాలనుండి పార్లమెంటుకు ఎన్నికైన ప్రతినిధులతో ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించిన మీదటే ప్రభుత్వం ప్రస్తుత బిల్లును సవరించడానికి తీర్మానించుకుంది.

లియాకతాలీకి నెహ్రూ జవాబు

శాంతిప్రతిపాదనలకు ముష్టిప్రదర్శనం మార్గం కాదని ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 5. "కాశ్మీర్‌మీద దాడిచెయ్యడం అంటే, భారత భూభాగంమీద దురాక్రమణ జరిపినట్లే, ఇట్టి దురాక్రమణను మా సర్వశక్తులా మేము ప్రతిఘటించి తీరుతాము." అని భారతప్రధాని నెహ్రూ పాకిస్తాన్ ప్రధాన మంత్రి లియాకతాలీఖాన్‌కు నిన్నపంపిన ప్రత్యుత్తరంలో హెచ్చరిక చేశారు.

"పిడికిలి బిగించి ముష్టిప్రదర్శనాలు సాగించడం వల్ల, యుద్ధప్రలాపాలవల్లా శాంతి సిద్ధించేదికాదు శాంతిప్రతిపాదనలు చేయదలిస్తే అది మార్గమేకాదు." అని కూడా నెహ్రూ ఉద్ఘాటించారు

"యుద్ధంచేసి అయినాసరే, కాశ్మీరును గురించిన మా ఆశలను, మనోరథాలను పూర్తిచేసి తీరుతామనీ, జీహాద్ ప్రచారంతిస్తామనీ మీరు అనవరతంగా ప్రచారం సాగిస్తున్నారు. పరిహద్దుల వద్దకు సైన్యాలను మేము కదిలించామంటే, దురాక్రమణ నివారణకోసం తగిన జాగ్రత్తలు చేసుకున్నామంటే, మీ ఈ ప్రచారమే అందుకు ముఖ్యకారణం. పాకిస్తాన్‌వల్ల ధురాక్రమణ సంభవించగల ప్రమాదం ఇలా కన్పిస్తున్నంతవరకూ, భారతదేశంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నాసరే, ఆత్మరక్షణకు అవసరమైన చర్యలన్నీ తీసుకోక తప్పదు," అని నెహ్రూ స్పష్టపరిచారు.

"మీ తంతివార్తలవల్ల తెలుస్తున్న సారాంశం ఏమిటంటే, కాశ్మీర్‌మీద సైన్యాలనుప్రయోగించే అధికారమూ, హక్కు మీకు ఉన్నాయని మీరు భావిస్తున్నారు; అంతేకాదు అవసరమైతే అట్టి పని చేస్తామని మీరు స్పష్టంగా ధ్వనించారు కాశ్మీర్‌మీద పాశుపతాయుధబలాలను ప్రయోగిస్తామన్న మీతీర్పు తెదిరింపు తూటాటిదికాదు. ఇది బహుకాలంనుంచి అనన్యాయంగా జరుగుతున్న ప్రచారం

ఈ సమావేశ ప్రారంభ కలిపుజ్జుమాన్ గారు చేసిన ప్రకటనకూడా ఇదిధోరణిలోవుంది. కాశ్మీర్ సమస్యనుఎట్లా పరిష్కరించాలి అన్న విషయంలో మన యిరువురి అభిప్రాయం ఒకదానికి ఒకటి పూర్తిగా విరుద్ధమని దీనివల్ల స్పష్టం అవుతున్నది

నిజానికి మనం ఇప్పుడు తేల్చుకోవలసిన అసలు సమస్యఏమి అంటే కశ్మీరమైనది కాదు; అది అతి సరళమైనది ఈ కాశ్మీర్ వివాదము, పరిష్కరించుకోవడానికి తిరిగి మనం యుద్ధానికి దిగాలా వద్దా అన్నదే మనం ప్రస్తుతంలో తేల్చుకోవలసిన ముఖ్య విషయం. 'కాశ్మీర్ విషయంలో మళ్ళీ యుద్ధానికి దిగకూడదని మా నిశ్చితాభిప్రాయం; కాని మీరు మాత్రం అట్టి హామీ ఏమీ ఇవ్వడానికి నిరాకరించారు

కాశ్మీర్ విషయమై ఐక్యరాజ్యసమితి ఏయే హామీలను ఇచ్చివున్నా మా వాటిని అన్నిటిని అక్షరశః పాలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా వున్నది కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానాలనుకూడా అమలు జరపడానికి మేము ఇప్పటికే కాదు ఎప్పుడూ సిద్ధమే కాని ఆ తీర్మానాలకు సంబంధించి కమిషన్ చూపు ఏ ఏ వాగ్దానాలను అయితే చేసివున్నదో వాటిని చెల్లించడానికి మీరు అంగీకరించారా

కాశ్మీర్ కమిషన్ ఇచ్చిన వాగ్దానాలేవో అక్కడ స్పష్టంగా వుండనే వున్నాయి. ఇందులో మేము కల్పించిందిగాని, కొత్తగా అర్థం తీసిందిగాని మేమీరాలేదు.

ఏది ఏమైనాసరే, కాశ్మీర్ ప్రజల తమ భవిష్యత్తును తాము స్వేచ్ఛగా నిర్ణయించుకోవాలన్న మా వాగ్దానానికి మేము నిలబడి తీరుతాము.

మీరు మీ సైన్యాలను మా పరిహద్దులకు దగ్గరగా నిలిపి వుంచినందుకు మేము ఏమీ ఆక్షేపించలేదు. మేము చెప్పినదల్లా ఏమిటంటే, మీ సైన్యాలు మా పరిహద్దులకు చేతివాటు దూరంలో వున్నాయి గనుకనున్నూ, మీ దేశంలో అడ్డూ ఆపూ లేకుండా జీహాద్ ప్రచారం సాగుతున్నది గనుకనున్నూ మేము ఆత్మరక్షణకోసం తగిన జాగ్రత్తలుపడక తప్పదు, అని. జీలమూ, రావల్పిండి ఇండియాకు చాలాదూరంలో వున్నాయని మీరు సమర్థించుకో జూచారు, అది నిజమే కావచ్చు కాని మీరు ఏ ప్రాంతం మీద దాడిచేయడానికి నిరంతరమూ ఉద్యుక్తులవుతున్నారో ఆ కాశ్మీర్ యొక్క పరిహద్దులకు ఈ రెండు పట్టణాలు అతి దగ్గరలో ఉన్నాయన్న విషయం మేము మరచిపోలేం ప్రత్యర్థి సైన్యాలు ఎక్కడ బారుగా మోహరించి వున్నప్పుడు ఏ చిన్న సంఘటన జరిగినా మహాయుద్ధంగా ప్రజ్వలించవచ్చు అంటూ మీరు ఒక వాక్యం ప్రయోగించారు ప్రస్తుతం మీ సైన్యాలు సరిగా ఎక్కడెక్కడ వున్నాయో నాకు తెలియదు. గాని మా సైన్యాలు మాత్రం ఏవీకూడా పరిహద్దుకు 20 మైళ్ల దూరంలో ఎక్కడా లేవు కాబట్టి ప్రత్యర్థి సైన్యాలమధ్య మహాసంగ్రామం ప్రజ్వలించే పూర్వకాలం యథాతథంగా నాకేమీ కన్పించడం లేదు మా సైన్యాలు మీ మీద ఏ కుట్రనైనా విరుచుకుపడడానికి సిద్ధంగా వున్నాయనీ, ఏ చిన్న సంఘటనో ఆసరాగా చూసుకొని దండయాత్రకు దిగడానికి తయారుగా వున్నాయనీ, మీరు ఆరోపించారు. మీ ఈ ఆరోపణ ఎంతమాత్రం వాస్తవంకాదు; మామీదమీరు దాడిచేస్తే తప్ప మాకు మేముగా దండయాత్రకు దిగమని నేను అనేక పర్యాయాలు స్పష్టం చేసివున్నాను ఆ మాటే ఇప్పుడు మళ్ళీ అంటున్నాను

పాకిస్తాన్ దురాక్రమణకు సన్నాహాలు జరుగుతున్న జాడలో కన్పించిన తక్షణమే మా సైన్యాలను మేము కదిలించడం జరిగింది ఇందుకోసం తాత్కాలికంకూడ కాలుతాను జూలై 28 తేదీన పెషావర్ నుంచి ఒక పాకిస్తాన్ పటాలం రావల్పిండికు కదిలి వస్తున్నట్లు మాకు తెలియవచ్చింది ఈ రావల్పిండి అన్నది పూంచ్‌కి 15 మైళ్ల దూరంలోవుంది పాకిస్తాన్ ఈ సైన్యాలను కదిలించింది పూంచ్‌మీద దెబ్బతీయాలనే వుద్దేశ్యంతోనే గాని

(2-వ పేజీ చూడుడు)

తూ.గోదావరిజిల్లాలో కూడా వరదలు!

డెల్టా ప్రాంతంలో వేలాది ఎకరాల ముంపు

అమలాపురం, ఆగస్టు 4: గత 15 రోజులుగా పరిసిన విపరీత వర్షాలవల్ల మధ్య డెల్టా ప్రాంతంలో అనేకవేల ఎకరాల పరిపాలం జలమయమైపోయింది మునుగనీదుపోయే పనలుగలేక నీరంతా అలాగే నిలచిఉన్నది కొన్ని ప్రాంతాలలో మాత్రమే నాట్లు పొద్యంగా కన్పిస్తున్నది. పైర్లకు అపార నష్టం వాటిల్లడంతో రైతులు చాలా ఆందోళన పడుతున్నారు తురగా పురుషోత్తం యం యల్. నీగారు యీ మధ్య తగిలిన కొన్ని గ్రామాలను చూచివచ్చినమీదట మా విలేఖరి వారిని కలుసుకోగా, రెండు తాలూకాలలో పొలాలు యిప్పటికీ గూడా జలమయమై ఉన్నవని, పంట పూర్తిగా పాడైపోయిందని అన్నారు.

సిక్కు పుణ్యక్షేత్రంపై పాక్ దాడి

భారతప్రభుత్వ అధిక్షేపణ

న్యూఢిల్లీ ఆగస్టు 4: పాకిస్తాన్ ఉపఖండంలో సిక్కు గురుద్వారా అన్నిటికంటె పెద్దదైన నాన్‌కానా సాహేబ్‌పై జరిగి ఆదివారంనాడు పాకిస్తాన్ పోలీసులు దాడి చేసినందుకు తీవ్రమగు అసంతృప్తి అందజేయాల్సిందని భారత ప్రభుత్వంవారు కరాచీయందలి తమ హైకమిషనరును ఆదేశించినట్లు తెలుస్తున్నది ఈ సిక్కు గురుద్వారం ముందే పాకిస్తాన్ పోలీసులు లైసెన్సులు కలిగి తుపాకులను కొన్ని తోటాలను మూడు తోటా పెట్టెలను (నడికట్లు) తీసుకొనిపోయారు

జపాన్ శాంతిసంధి చర్చలలో ఇండియా బహుశా పాల్గొనదు'

ఫ్రెంచి వార్తాసంస్థ ఢిల్లీ విలేఖరి ప్రకటన

పారిస్, ఆగస్టు 4 "పెన్సిలువేనియా రాష్ట్రంలో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే జపాన్ శాంతిసంధి సమావేశంలో ఇండియా పాల్గొనడం సంభవంకాదని" న్యూఢిల్లీలోని ఫ్రెంచి వార్తా సంస్థ విలేఖరి వ్రాశాడు.

ఆవిలేఖరి ఇంకా ఇలా వ్రాశాడు - "జపాన్ శాంతిసంధి ముసాయిదాపట్ల తన అభిప్రాయాలను భారతప్రభుత్వం ఇటీవల అమెరికాకు తెలియపరిచింది అనిఅమెరికా ప్రతిపాదనలకుభిన్నంగా ఉన్నవి. వాటిని అమెరికా నిరాకరించడం తిథ్యం. ఢిల్లీలోని అధికార వర్గాలవారు ఈ విషయంపై వ్యాఖ్యానించడంలేదు. జపాన్ శాంతి సంధిపై సంతకం చేయడానికి నిశ్చయించేపక్షములో జపాన్‌తో ప్రత్యేకంగా మరొకసంధి జరుపుకొనడానికి ఇండియా ఇష్టపడకపోవచ్చును. లేకజపానులో యుద్ధ పరిస్థితి అంతంచేసి, అంతటితో పరిష్కరించుకోవచ్చు కూడా."

సప్తపరిషత్తుల వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4. క్రిందటియుద్ధకాలంలో జపాన్‌లోని ఇండియా ఆస్తులకు నష్టం సంభవించినది. అందుకుగాను జపాన్ చెలించవలసిన మొత్తము సప్తపరిషత్తులకు సంబంధించిన లెక్కలను టోకియోలోని భారతప్రభుత్వ ప్రతినిధివర్గం సత్వరమే తయారుచేస్తున్నట్లు కేంద్ర వాణిజ్యశాఖ తూర్జాన ప్రకటించినది.

ఫిలిప్పీన్సు ప్రతిపాదన నిరాకరణ

మనిలా, ఆగస్టు 4: జపాన్ శాంతి సంధి ముసాయిదాలో ఫిలిప్పీన్సుకు జపాన్ సప్తపరిషత్తులు చెల్లించాలనే షరతు చేర్చాలంటూ ఫిలిప్పీన్సు ప్రతిపాదించినది ఆ ప్రతిపాదనను అమెరికాప్రభుత్వం "నిరాకరించినట్లే"నని "మనిలా డెయిలీ బులెటిన్" నేడు ప్రకటించినది. ఈ తగాదాను అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడానికి కూడా అమెరికా సమ్మతించలేదని ఇక్కడి అమెరికన్ రాయబారి ఫిలిప్పీన్సు అధ్యక్షుడు క్వెరినోకు నిన్న తెలియపరిచారట

ఇండియా, పాకిస్తాన్, బర్మా ఇండోనీసియాల సమావేశం

జర్తా, ఆగస్టు 4 జపాన్ శాంతి సంధిపై ఇండోనీసియా సంతకంచేసేది, లేనిది అంతిమంగా ప్రచురించబడు ముసాయిదాపై ఆధారపడి ఉంటుందని ఇండోనీసియా విదేశాంగశాఖ కార్యదర్శి నేడు ఇక్కడ ప్రకటించారు

ఆగస్టు 7వ తేదీని ఇండోనీసియా ప్రతినిధివర్గంతో రంగూన్‌లో సమావేశం జరపవలసినదని ఇండియా, పాకిస్తాన్, బర్మాలను ఇండోనీసియా ప్రభుత్వం ఆహ్వానించినదని ఆయన చెప్పారు ఈ సమావేశంలో జపాన్ శాంతిసంధిపై చర్చలు జరుగుతవి ఈ ఆహ్వానానికి బర్మా ఇంకా సమాధానం ఇవ్వలేదట తగినంత వ్యవధిలేని కారణంపై ఇండియా, పాకిస్తాన్‌లు కూడా పాల్గొనలేకపోతే, ఆఖరి ముసాయిదా ప్రచురింపబడిన తరువాత తూ'జాలుసుకోలాలు జరిగాక్రాలో సమావేశం జరపగలదని కూడా ఆయన ప్రకటించారు

22 దేశాల సమ్మతి

వాషింగ్టన్, ఆగస్టు 4 జపాను సంధి ఒడంబడిక విషయమై పాన్ ఫ్రాన్సిస్కోలో జరిగే సమావేశానికి హాజరౌతామని 22 దేశాలు ప్రత్యుత్తరాలు పంపాయనీ, కాని రష్యా వద్దనుంచి మాత్రం ఇంతవరకు సమాధానం లేదని అమెరికా విదేశాంగశాఖ నిన్న ప్రకటించింది.

సంజాయిషీ చెబితేనే తిరిగి కేసాంగ్ చర్చలు

టోకియో, ఆగస్టు 5: కేసాంగు ప్రాంతం తాటస్థ్యాన్ని భంగపరచినందుకు కమ్యూనిస్టులు "సంతృప్తికరమైన సంజాయిషీ" చెప్పే పర్యంతం కొరియా యుద్ధం విరమణ సంభాషణలలో సమితి ప్రతినిధులు పాల్గొనరని సమితి సర్వసైన్యాధిపతి జనరల్ రిడ్జివే నేడు ప్రకటించారు

తెల్లవారుజామున 3 గంటల వరకు జరిగిన సమావేశానంతరం జనరల్ రిడ్జివే ఒక ప్రత్యేక ప్రకటన చేశారు దానిలో సైనికంగా ఉన్నది కేసాంగు ప్రాంతం తాటస్థ్యాన్ని భంగపరచినందుకు కమ్యూనిస్టులు సంతృప్తికరమైన సంజాయిషీ చెప్పి, ఇకముందు అట్టి పుల్లంఘన జరుగదని హామీ ఇచ్చేవరకు యుద్ధవిరమణ సంభాషణలు కొనసాగించడానికి సమితి అంగీకరించదని జనరల్ రిడ్జివే స్పష్టం చేశారు

కమ్యూనిస్టు సైన్యాధిపతులకు ఇవరల్ రిడ్జివే పంపిన సందేశంలో జలా ఉన్నది.—"నిన్న కేసాంగులో యుద్ధవిరమణ సంభాషణలు జరుగుతున్న ప్రదేశానికి సుమారు 100 గజాల దూరంలో ఒక సాయుధ కమ్యూనిస్టు పదాతి సైన్యదళం కనపడినది కేసాంగుకు చుట్టూ అయిదుమైళ్ల దూరంలో ఉన్న ప్రాంతాన్ని తటస్థంగా పరిగణించవలసినదని కోరుతూ జూలై 18వ తేదిని నేను మీకు సందేశం పంపాను మీ అంగీకారంపై కేసాంగు ప్రాంతం తటస్థమని ప్రకటించడం జరిగినది ఇప్పటిచర్య మీ వాగ్దానాలకు, నేను లాగడికోరిన హామీలకు విరుద్ధం ఈ చర్యకు మీరు తగిన సంజాయిషీ చెప్పే పర్యంతం సమితి ప్రతినిధులు సమితి బలాల ఆక్రమణలో ఉన్న ప్రాంతంలోనే ఉంటారు"

(2 వ పేజి చూడుడు)

అస్సాం పశ్చిమ బెంగాల్ ప్రశాంత పరిస్థితి

పాకిస్తాన్ పత్రికల అసత్య ప్రకటనల ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 4: అస్సాం, త్రిపురా ప్రభుత్వాల రికార్డులను షిలాంగ్ నుండి అస్సాములోని సురక్షితమైన లోతట్టు ప్రాంతాలకు తరలిస్తున్నారని, పబ్లిక్ డిసిప్లిన్ భజాగానను, ఇతర ముఖ్యమైన రికార్డులను అస్సాములందలి కరీమ్‌గంజ్ నుండి ఇదివరకే తరలించారని పాకిస్తాన్ పత్రికలు ఇటీవల ప్రచురించిన వార్తలు కేవలం నిరాధారములని భారతప్రభుత్వంవారు నేడు ప్రకటించారు. "పాకిస్తానులో బిగించిన పిడికిళ్లతో ప్రజలు ఈరకమైనవి జరుపుతుండడంవల్లను దీపాలు ఆర్పివేయడంవల్లను యుద్ధవాతావరణ మేర్పడింది. అస్సాంకు పశ్చిమ బెంగాలులో యిట్లుగానే వాతావరణము ప్రశాంతంగా వున్నది' అని ప్రభుత్వంవారు తమ ప్రకటనలో చెప్పుతున్నారు.

షేక్ అబ్దుల్లా డా॥ గ్రాహం చర్చలు

శ్రీనగర్, ఆగస్టు 4 కాశ్మీర్‌లో ఐక్యరాజ్య సమితి ప్రతినిధి డా॥ ఫ్రాంక్ గ్రాహం నేటి సాయంకాలము కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లాగారిని వారి భవనంలో దర్శించి 85 నిమిషాలు మాట్లాడారు. కాశ్మీర్ సంస్థానానికి రెండవసారి వచ్చిన తర్వాత డా॥ గ్రాహం షేక్ అబ్దుల్లాగారిని కలుసుకోవడం ఇదే మొదటిసారి. మొదటిసారి వచ్చినప్పుడు ఆయన కాశ్మీర్ ప్రభుత్వం వారి అతిథిగా వున్నాడు. ఇప్పుడు ఆయన ప్రభుత్వ అతిథి కాడు కేవలం ఉదయం ఆయన, తన భృత్యుడితో కలసి బయలుదేరి వెళ్లుతున్నాడు

లార్డ్ జోవ్యాఖ్య

కలకత్తా, ఆగస్టు 4. "ఉభయపక్షవాదుల రాజకీయ నేతృత్వంతో, సామరస్యంతో వ్యవహరిస్తే, కాశ్మీర్ సమస్యను సులభంగా పరిష్కారంచేసుకోవచ్చును ఇండియా పాకిస్తాన్లకు భవిష్యత్తంతా ముందే వుంది ఈ 2 దేశాలూ శాంతిసామరస్యాలతో కలిసిమెలిసి జీవించగలవని విశ్వసిస్తున్నాను. యుద్ధం అంటే ఏమిటో అనుభవంవున్న వారు ఎవరూ యుద్ధాన్ని వాంఛించరు" అని బ్రిటన్‌లార్డు ఛాన్సలరు లార్డు జోవిట్ ఈ వేళ యిక్కడ అన్నాడు.

పెర్షియా పెట్రోలు సమస్యగురించి ప్రస్తావించగా, ఈసమస్యను పరిష్కరించడానికి భాగస్వామ్య పద్ధతి ఎందుకు అవలంబించకూడదో తమకు అర్థంకాకుండా వున్నదని అన్నాడు

ప్రజలకు ఉపయోగంలేని నేటి కంట్రోల్సును రద్దుచేయాలి

ప్రజాపార్టీ కేంద్రసంఘ తీర్మానం: భాషారాష్ట్ర విచారణకు ప్రత్యేకసంఘం వీర్పడాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 "ప్రస్తుతం కంట్రోల్సు అమలు జరుగుతూవున్న పద్ధతి ధనికులకు, దొంగ వ్యాపారులకు మాత్రమే లాభదాయకంగా ఉంటున్నది. సామాన్యప్రజలకు ఈ కంట్రోల్సు ఏమీ ప్రయోజనకరంగా లేవు లంచగొండితనం, దొంగవ్యాపారం అభివృద్ధి చెంది ప్రజల నైతికపతనానికి దారితీస్తున్నవి ప్రమాదాలు ఎన్ని ఉన్నా ఈ పరిస్థితుల్లో కంట్రోల్సును తొలగించి స్వేచ్ఛా వ్యాపారాన్ని ప్రోత్సహించడమే మంచిది" అంటూ అఖిలభారత కిసాన్, మజ్దూర్ ప్రజాపార్టీ కేంద్ర సంఘం తీర్మానించింది

కంట్రోల్సును రద్దుచేయాలనే తీర్మానంతోపాటు, భాషారాష్ట్ర నిర్మాణవిషయమై ప్రత్యేకంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనదంటూ, ఈ సమస్య పరిశీలనకు ఉన్నతాధికారుల సంఘం ఒకటి ఏర్పాడాలని ప్రజాపార్టీ కేంద్రసంఘంవారు సూచించారు.

కృపలానీగారి అధ్యక్షతన పార్టీ కేంద్రసంఘం నిన్న, ఇవాళ ఇక్కడ సమావేశమైంది. సంఘం అయిదుగురు సభ్యుల్లో కేలప్పన్ తప్ప మిగతా నలుగురూ, డాక్టర్ పి పి ఘోష్, శ్రీ ప్రకాశం, రఫీ అహమ్మద్ కిద్వాయ్, పాదిక్ అలీ గార్లు, ఈ సమావేశాలకు హాజరైనారు. కేలప్పన్ బదులు దామోదరమీనన్ ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రతేకాహ్వానంమీద మహామాయప్రసాద్ సిన్హా, ప్రొఫెసరు శిబ్బన్‌లాల్ సక్సేనా, బాబు రామనారాయణ సింగ్, శ్రీమతి సుచేతా కృపలానీ ఈ సమావేశాలకు హాజరైనారు.

పార్టీ నిర్మాణానికి సంబంధించిన ప్రధాన విషయాలనే కేంద్రసంఘం వారు ఈ రెండురోజుల సమావేశాల్లో చర్చించినట్లు తెలుస్తున్నది ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని ఏర్పాటు చేయడానికి కిద్వాయ్ గారికి సర్వాధికారం ఇచ్చారు వీరు కాలుగైదు రోజుల్లో లక్నోవెళ్లి, అక్కడనుంచి బయలుదేరి రాష్ట్రం అంతటా పర్యటిస్తారు

పార్టీ నిర్మాణానికి సంబంధించి కేంద్రసంఘం ఈ విధంగా నిర్ణయాలు చేసింది:

పార్టీలో సభ్యులను చేర్చే కార్యక్రమం తీవ్రతరం చేయాలి. అస్సాం, బీహార్, కేరళ, బెంగాల్, ఆంధ్ర రాష్ట్రాల్లో అడ్‌హాక్ కమిటీల స్థానమను కేంద్రసంఘం అనుమతించింది. అడ్‌హాక్ కమిటీలు ఏర్పడినప్రాంతాలు 15 నుండికి మించని కార్యకర్తలను ఏర్పాటు చేసుకోవచ్చును. అభిలభారత కార్యవర్గం సభ్యుల సంఖ్య మరీ అంతే ఉంటుంది ఈప్రకారం కేంద్ర కార్యవర్గాన్ని త్వరలో విస్తృతం చేయడం జరుగుతుంది రాష్ట్ర పార్టీలకు వీరైనంత తక్కువ అధికారము ఉంటుంది.

కృపలానీగారి వివరణ

ఈ సమావేశాలు సమాప్తమైన తరువాత ఆచార్య కృపలానీగారు పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ దేశం అవాంతర పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చిన సందర్భంలో తమ పార్టీవారు నిర్వర్యయిన దేశభక్తులైనా వ్యవహరిస్తారని చెప్పారు. పార్టీ ఆర్థిక స్థితిగతులనుగురించి మాట్లాడుతూ తాము పూర్తిగా ప్రజలమీదనే ఆధారపడి ఉన్నామన్నారు. ఇవాళటి రోజుల్లో ప్రభుత్వానికి ఎంతడబ్బున్నా, ప్రజల సహాయ సహకారాలతో కాంగ్రెసు అభ్యర్థులు, ఆస్తి అంత ఆర్థిక బలంలేకపోయినా సెగ్గారనీ, అలాగే తమ పార్టీకి ప్రజల సహాయపడితే ఆర్థికచిక్కులు అంటూ ఏమీ ఉండబోవనీ అన్నారు. ప్రజలు ఆ విధంగా సహాయపడతారనే తాము ఆశిస్తున్నట్లు చెప్పారు ఎన్నికలలోపరంగా కాంగ్రెస్ డబ్బు బహులంచేస్తున్నది తమకు తెలుసనీ, అయితే ఆవిధంగా బహులంచేయగల స్థితి తమకులేదనీ కృపలానీగారన్నారు.

తీర్మానాల వివరాలు

నేటి సమావేశంలో ఆమోదించబడిన తీర్మానాల్లో ముఖ్యమైనవి ఇవి:

మొదటితీర్మానం పార్టీకార్యక్రమ లక్ష్యాన్ని వివరించి ఆ కార్యక్రమ నిర్వహణకు ప్రజల సహాయ సహకారాలను అర్థించింది. తమ నాయకుడు ఆచార్య కృపలానీ ఇటీవల వివిధ రాష్ట్రాల్లో పర్యటించినప్పుడుప్రజలు చూపిన ఉత్సాహానికి కేంద్రసంఘం కృతజ్ఞత ప్రకటించింది. "మా పార్టీ లక్ష్యాలకు మీ ఆమోదం ఉన్నప్పటికీ, మా పార్టీ అంగ నిర్మాణఖర్చుకోసం పూర్తి అయి బలపడలేదు. మా ఆర్థిక వనతి చాలా పరిమితమైఉంది అయితే మీ కంతా మా అండనుండి, ఉదారంగా మాకు సహాయంచేస్తే ఈలోపాలన్నింటినీ సవరించుకోవచ్చు." అని ఈ తీర్మానం ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నది. పార్టీ కార్యక్రమ లక్ష్యాన్ని ఈతీర్మానం ఈవిధంగా పేర్కొంటున్నది

"ప్రస్తుత ప్రమాదాలను జయప్రదంగా ఎదుర్కొని ప్రజాస్వామ్యం ముక్తిరంగా ఏర్పడేటట్లుచేయ మా పార్టీ కృషి చేస్తుంది నేడు జాతీ బాధలూ ఆకాట్లు పడుతున్న ప్రజలకు ఆశలంకమైన, సమర్థతగల, మంచి ప్రభుత్వాన్ని ప్రసాదించడానికి మా పార్టీ కృషి చేస్తుంది"

కంట్రోల్సుకు సంబంధించిన తీర్మానం ఇలా ఉంది.

"అవసరమైన వస్తువులను సరసమైన ధరలకు ప్రజాసామాన్యానికి అందించడమే కంట్రోల్సు లక్ష్యం. కాని ఇప్పటికంట్రోల్సు అమలు జరుగుతున్న పద్ధతి ఆశ్చర్యకరంగానూ, అసంతృప్తికరంగానూ, అనీతికరంగానూ ఉండటం వల్ల కంట్రోల్సు ఉద్దేశ్యమే తప్పుమయిపోయింది బీదప్రజల కవిస్థావసరాలైనా తీరడంలేదు పరిగాదా ధనికులుమాత్రం ఏదికావాలనుకున్నా, పొందకలుగుతున్నారు వస్తువులను విపరీతంగా చేర్చిపెట్టుకోవడం, దొంగవ్యాపారం, పరిపాలనలో అవినీతి ప్రబలంగా ఉండి సంఘం నైతికస్థాయికి విఘాతం ఏర్పడుతున్నది. ఈ పరిస్థితుల్లో నిరర్థకమైన కంట్రోల్సును అమలులో ఉంచేదంకంటే, ఎన్ని ప్రమాదాలను యెదుర్కొనవలసి వచ్చినప్పటికీ వాట్ని రద్దు చేసి,

(2-వ పేజీచూడుడు)

చాంగ్ సేనల ఆకస్మికచర్యవల్ల బర్మా సరిహద్దులో ప్రమాద పరిస్థితి

జాతీయ చైనా సైనికులతో ఇటు బర్మా అటు కమ్యూనిస్టు చైనాల ప్రతిఘటన

రంగూన్, ఆగస్టు 4 చైనా, బర్మాల సరిహద్దులోని పర్వతాలలో వేలకొలది జాతీయ చైనా సైనికులు కమ్యూనిస్టు చైనా సైన్యాలతోను, బర్మా సాయుధ బలాలతోను పోరాడుతున్నట్లు వార్తలు వస్తూన్నవని పీటిఐ విలేఖరి వ్రాస్తున్నాడు

ఈ వార్తలపై బర్మా ప్రభుత్వాధికారులు వ్యాఖ్యానించడం లేదు అయినా, బర్మా సరిహద్దువైపు బర్మా సైన్యాలు విశేషంగా తిరలిపోతున్నట్లు రంగూన్ చేరుకున్న ప్రయాణికులు చెబుతున్నారు

ఈ పోరాటం ఫలితంగా బర్మా సరిహద్దుకు అపాయం ఏర్పడిందనీ, అక్కడి పరిస్థితి చాల తీవ్రంగాఉన్నదనీ రంగూన్‌లోని రాజకీయ వర్గాలవారు చెబుతున్నారు బర్మానుండి 18,000 మంది జాతీయవాద చైనా ప్రభుత్వ సైనికులు చైనాలోని యూనాన్ రాష్ట్రంలో ప్రవేశిస్తున్నట్లు రెండురోజుల క్రితం పెయింగాన్‌నుండి వార్తలు వచ్చినవి

బర్మా సరిహద్దులో ఉన్న జనర

నూనె సమస్యపై చర్చలు మొసాదిక్ వ్యాఖ్య

టెహరాన్‌కు ప్రతినిధి వర్గం రాక

టెహరాన్, ఆగస్టు 4 పర్షియాకు వక్షపరమైన పద్ధతిని బ్రిటన్‌తో ఒడంబడికలు జరుపుకోవడం కన్న రాజీ కావడం ఇవ్వడం తనకిష్టమని ప్రధాని డాక్టర్ మహమ్మద్ మొసాదిక్ ఈ రోజున సెనేట్‌లో ప్రకటించారు.

దక్షిణ పర్షియాలోని నూనెగనులలో నూనె ఉత్పత్తి చేయడానికి ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థకు ఉన్న హక్కుల్యాన్ని పర్షియా ప్రభుత్వం రద్దుచేసినట్లు కూడా ఆయన ప్రకటించారు డాక్టర్ మొసాదిక్ ఇంకా ఇలా చెప్పారు పర్షియాలోని నూనె పరిశ్రమను జాతీయపరుచేస్తూ ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 20 వ తేదీన ఒక చట్టం చేసినది. ఆచట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించినది. అందువల్ల నే నూనె సంస్థ హక్కుల్యాన్ని రద్దుచేయడమైనది ఇక పర్షియాలో నూనె ఉత్పత్తి చేసే హక్కు పర్షియా ప్రభుత్వానికి మాత్రమే ఉన్నది.

నూనెపరిశ్రమ జాతీయపరం చేస్తూ పర్షియా ప్రభుత్వం జారీచేసిన చట్టాన్ని గుర్తించిన కారణంచేత, అంతర్జాతీయ న్యాయస్థానానికి బ్రిటన్‌లో గడపెట్టుకున్న వరభాస్తు అర్థంలేదనీ, పర్షియా ప్రధాని ఉపకార్యదర్శి డాక్టర్ కుంస్కీ ఫతేమీ నేడు ప్రకటించారు. అందువల్ల బ్రిటన్ త్వరలో తన దరఖాస్తు ఉపసంహరించు కుంటుందని ఆశిస్తున్నట్లుకూడా ఆయన చెప్పారు.

బ్రిటిష్ ప్రతినిధుల రాక

పర్షియా ప్రభుత్వంతో రాయబారాలు జరిపే బ్రిటిష్ ప్రతినిధి వర్గం వారు లండన్‌నుండి విమానంలో నేడిక్కడికి చేరుకున్నారు లార్డ్‌ప్రివీసీల్ రిచర్డ్ స్టోక్స్ వారికి నాయకుడు వారికి విమానాశ్రయంవద్ద పర్షియా ఆర్థిక కార్యామాత్య అలీఖాన్ తప్పే, బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగులు స్వాగతంఇచ్చారు శ్రీందటివారం హారిమన్ తోకలసి లండన్ వెళ్లిన బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డు కూడా అక్కడినుండి టెహరాన్ వచ్చారు

బ్రిటిష్ ప్రతినిధులు టెహరాన్ రావడానికి కారణమైన హారిమన్ గతి రాత్రి ఇలా ప్రకటించారు: "తిరిగి పర్షియానుండి నిబేలాలకు మూడు పరభరా జరిగేటట్లు చేయడమే ఈ రాయబారాల లక్ష్యం" తన ప్రయత్నాల పట్ల బ్రిటిష్ ప్రభుత్వము, పర్షియా ప్రభుత్వము అవలంబించిన వైఖరికి వాటి తోడ్పాటుకు ఆయన తన కృతజ్ఞత వెలిబుచ్చారు.

ట్రూమన్ హర్షం

వాషింగ్టన్, ఆగస్టు 4. నూనెగనుల పై సంభాషణలు పునః ప్రారంభించడానికి బ్రిటన్, పర్షియాలకు అంగీకారం కుదిరినందుకు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంలో టెహరాన్‌లోని అమెరికన్ రాయబారి డాక్టర్ హెన్రీ గ్రేడ్ డీన్ ప్రత్యేక ప్రతినిధి ఎవరెల్ హారిమన్ చేసిన కృషి తనకు చాల సంతృప్తి కరంగా ఉన్నదని ఆయన ప్రకటించారు.

బెర్లిన్‌లో యువజన సమ్మేళనం

స్కాటిష్ యువకుల ప్రదర్శన

వియన్నా, ఆగస్టు 4 తూర్పు బెర్లిన్‌లో రేపు ప్రారంభమయ్యే ప్రపంచ యువజన సమ్మేళనంలో పాల్గొనేందుకు 800 మంది స్కాటిష్ యువకులు ఆస్ట్రియానుంచి బయలుదేరగా పరిమాస్తుపద్ద అమెరికన్ అధికారులు వారిని అటకాయించారు. ఎందుకు అధిక్షేపణగా ఈ యువకులు ఆస్ట్రియాలో ఫ్రెంచిఆక్రమిత మండలంలో కిట్జ్‌బ్యూహ్‌లో వున్న బ్రడన్ కన్వేటుపద్ద ప్రదర్శన జరిపారు.

లండన్‌నుంచి యువజన ప్రతినిధుల ప్రయాణం

లండన్, ఆగస్టు 4 తూర్పు బెర్లిన్‌లో రేపుజరిగే ప్రపంచ యువజన సమ్మేళనానికి హాజరయ్యేందుకుగాను లండన్‌నుంచి ఈ వేళ వెయ్యిమంది యువజన ప్రతినిధులు బయలుదేరారు ఇందులో దాదాపు 8 వ వంతుమంది ఆఫ్రికన్లు.

సైన్యాల సంసిద్ధత

బెర్లిన్, ఆగస్టు 4. తూర్పు బెర్లిన్‌లో ప్రపంచ యువజన సమ్మేళనం జరిగే 15 రోజులూ పశ్చిమ బెర్లిన్‌లని బ్రిటిషు ఫ్రెంచి, అమెరికన్ సైన్యాలు అన్ని అవాంతరాలకు సిద్ధంగా సమాయత్తం చేసి వుంచబడినాయి

ఆడినోర్ విజ్ఞప్తి

బాన్, ఆగస్టు 4 తూర్పు బెర్లిన్‌లో రేపు జరిగే ప్రపంచ యువజన సమ్మేళనాన్ని బహిష్కరించవలసిందిగా పశ్చిమ జర్మనీ ఛాన్సలరు డా॥ కొన్రాడ్ ఆడినోర్ పశ్చిమ జర్మనీ యువకులకు ఈ వేళ విజ్ఞప్తి చేశాడు యువకులచేత తమమీద తిరుగుబాటు చేయించడానికి కమ్యూనిస్టులు ఈ తంత్రాలను పన్నారని ఆయనఅన్నాడు.

'త్వరలోనే అన్నపస్త్రాల కొటకం తీరిపోతుంది'

ఎన్నికల్లోకాంగ్రెస్‌నేబలపర్చాలని తెనాలితాలూకాలో చంద్రమౌళి సంజీవరెడ్డిగార్ల ఉద్బోధ

తెనాలి, ఆగస్టు 8: "కాకాలికి మైన కష్టాలవల్ల నిస్పృహపడకండి. ఇక కొద్దికాలంలో యీ కష్టాలన్నీ గడచి గట్టెక్కుతాము ఈజాలుగెండ్లలోను కాంగ్రెసు ప్రభుత్వం ప్రజాహిత కార్యాలెన్నో సాధించింది. అయినా జీవితానికి ప్రధానావసరములైన కొన్ని వస్తువులు ముఖ్యంగా ఆహార కరువు యేర్పడినందువల్ల, జన సామాన్యం ప్రతికూలతలకువిమర్శకు వెనిమొగ్గుతున్నట్లున్నది ఈ ఆహార కరువు కేవలం మానవ కల్పితమైనది కాదు స్వతః దేశం ఆహారం విషయంలో స్వయం సమృద్ధం కాకపోవడం, దీనికితోడు వరదలు భూకంపాలు వచ్చి పడడం యిందుకు ముఖ్యకారణం కాంగ్రెసు ప్రభుత్వం, ఆహార విషయంలో దేశాన్ని స్వయం సమృద్ధంచేయడానికి పెద్దపెద్ద ప్రాజెక్టులని కార్యక్రమానికి పూనుకొన్నది ఇక కొద్ది కాలంలో యీ బాధ నివృత్తి అవుతుంది" అని మదరాసు ప్రభుత్వ హైనిక స్వపరిపాలన శాఖామంత్రి గౌ॥ కల్లూరి చంద్రమౌళి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి గారలు యీ 1,2, తేదీలలో తెనాలి తాలూకా పర్యటన సందర్భంలో ఆయా గ్రామాలలోజరిగిన బహిరంగ సభలందు ప్రజలను ఉద్బోధించారు ప్రతిగ్రామంలో ప్రజలు, మేళతాళాలతో ఊరేగించి నాయకులను ఘనంగా సత్కరించి, కాంగ్రెసు సంస్థను విరివిగా విరాళాలిచ్చారు

ఈ సంచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు అలపాటి వెంకట్రామయ్య, కార్యదర్శిఆర్ వీరారెడ్డి వెలువాలు సీతారామయ్య, పుర్రుంబాక శ్రీరాములు, అనుగు రామిరెడ్డి కాకు ప్రహ్మానందరెడ్డి, పుట్టా సుబ్బయ్య, అయినరావు, మంతెన వెంకటరాజు, రామసేని నారాయణ మర్రి సురవారెడ్డి, కొల్లూరు కొటయ్యచౌదరి చిట్టిసేని అచ్చయ్య కొత్తపల్లి ఉమామహేశ్వరరావుగారలు పాల్గొన్నారు

చంద్రమౌళి, సంజీవరెడ్డి గారలు, గుంటూరు జిల్లాలో పర్యటనను యీ తేదీలతోనే ప్రారంభించ దలచి, యీ 1 వ తేదీని ఉదయం మద్రాసు నుండి యిచ్చటికివచ్చి ఉదయమే ఇంటూరు గ్రామం వెళ్ళారు గ్రామ ప్రజలు మేళతాళములతో నాయకులకు ఘనస్వాగతి మిచ్చారు. సంజీవరెడ్డిగారు, ఆంధ్రరత్న గ్రంథాలయం తెరచారు. అందులోనే చంద్రమౌళిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయంముందు మంతెన వెంకట్రాజాగారు కత కొన్నెగురవేశారు. పిదప కొత్తగడ్డవారిపైన్యూలులో మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది పంచాయతీబోర్డు తరఫున అధ్యక్షులు కొత్తగడ్డ విశ్వనాథంగారు సంద్రమౌళి సంజీవరెడ్డిగారలకు స్వాగత పత్రాలను సమర్పించారు పొదులతరఫున దంటు రాజగోపాలంగారు, బోర్డు హైస్కూలుతరఫున కస్తూరి సీతారామయ్యగారు స్వాగతపత్రాలనుయిచ్చారు గ్రామం తరఫున రాష్ట్రకాంగ్రెసుకు 1116/- లు విరాళమివ్వబడింది

సభలో చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ నాలుగుసంవత్సరాల తరువాతి, రాష్ట్రకాంగ్రెసుకు ప్రభుత్వానికి పాత్రుకలయడం పంతోషదాయకమని అన్నారు ఈనాలుగు సంవత్సరాలుగ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వంలో లోపాలేమైనా ఉంటే సంస్కరించాలి గాని విసుగుచెందరాదని అన్నారు పంచాయతీబోర్డులవిషయం చెబుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీబోర్డులు కృషిచేయాలని హెచ్చరించారు సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తు యిలా అన్నారు "దేశం స్వతంత్రమైనాలు నెండ్లయింది జీవిత భారములు తీవ్రతరమై బట్ట కరవేర్పడడంతో, యీ నాలు గేండ్లు తాము న్న ది స్వరాజ్యంలో నేఅన్నభావం, జనసామాన్యానికితట్టక పోవచ్చు ఒకవేళ తిట్టినా యెందుకీ స్వరాజ్యం అని బాధపడవచ్చు కాని ఒక్కటి గమనించాలి స్వరాజ్యం వచ్చే రావడంతో వేకష్టాలన్నీ పోవు ప్రస్తుత ఆహారకరవుకు కారణం, మనకు ధాన్యం పరభరాచేసే యితర దేశాలు యుద్ధంలో పలిగిపోయాయి. మన దేశంలోగూడా పంటతగ్గిపోవడం వరదలు, భూకంపాలు రావడం సంభవించిది దీనికితోడు జనాభా పెరగడం అందుకనే అమెరికా, కెనడా దేశాలను ఆహారధాన్యాలకై అర్థించవలసి వచ్చింది ఇలా శాశ్వతంగా పరాయిదేశాలపై ఆధారపడిఉండడం అసాధ్యమైన పని గనుక, ఆహారం విషయంలో దేశాన్ని స్వయంసమృద్ధి మొనర్చాలనే సంకల్పంతో, ప్రభుత్వం పెద్దపెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకొన్నది తుంగభద్రా ప్రాజెక్టు దాదాపు పూర్తిఅయింది కొద్ది కాలంలో కొన్నిలక్షల యకరాలు సాగులోకి వస్తుంది భవాని ప్రాజెక్టు ఆపకట్టగూడా తయారు అవుతున్నది మిగతా ప్రాంతాలలోని ప్రాజెక్టులు గూడా కొద్ది కాలంలో తయారు కావస్తున్నవి కనుక ప్రస్తుత ఆహారకరవుకుగల కారణాలను, యీ కరవు నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని గమనిస్తే ఆహారకరవుకు ప్రభుత్వాన్ని నిందించడం అన్యాయమని ప్రతివారికి తెలుస్తుంది.

త్వరలో ఎన్నికలు జరుగబోతున్నవి ఈ ఎన్నికలనిమిత్తం ఎన్నో పార్టీలు పుడుతున్నవి. మామీద కోపంతో, రంగా, ప్రకాశంగారలు కాంగ్రెసునుండి వైదొలగిపోయారు అయితే వారు ఒకర్ని ఒకరు కాబట్టుకోవడంతోనే సరిపోతున్నది.

ప్రకాశం రంగాగారల ప్రజాపార్టీ యీ ఎన్నికలలో పాల్గొంటే, పూర్వం 'పీపిల్స్'పార్టీ అయినట్లే అవుతుంది. కాంగ్రెసు మహాసంస్థ. అందు మీరు గణించదలచింది వ్యక్తులు గాదు వ్యక్తులు అస్థిరమైనవి సంస్థలు శాశ్వతములు కాబట్టి అలాంటి లోపాలుంటే సంస్కరించుకో వచ్చునాని సంస్థను నాశనం చేయరాదు." కనుక మీరంతా కాంగ్రెసును బలపర్చాలి అని రెడ్డిగారన్నారు. అల్పాహార విందు అనంతరం చంద్రమౌళి సంజీవరెడ్డిగారలు పొదులూరు వెళ్లారు.

పొదులూరు

గ్రామప్రజలు, చంద్రమౌళి సంజీవరెడ్డిగారలకు ఘనస్వాగతి మిచ్చారు పంచాయితీబోర్డు తరఫున అన్నపరెడ్డి సుబ్బారెడ్డిగారు స్వాగతపత్రం సమర్పించి, ప్రదేశ్ కాంగ్రెసుకు 1116/-లు విరాళమిచ్చారు. అనంతరం జరిగిన బహిరంగసభలో చంద్రమౌళిగారు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను, మన మీ ఓటు చాలు కాంగ్రెసు సంగతి చూచి కాలం కాంగ్రెసులో పనిచేసే కృషలవంటి నాయకులు, కాంగ్రెసు వేరు, ప్రజలు వేరు అనడం సబబుగాలేదన్నారు. సంజీవ రెడ్డిగారు మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెసు పంథానిని ప్రజలు విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తిచేశారు రంగాగారి హుంకారములో కలేగాక, యీ దబ్బు, సక్రమంగా వినియోగపరచ బడునని చెప్పారు.

ఎన్నికల విషయం ప్రస్తావిస్తూ ప్రజా ప్రభుత్వాన్ని సుస్థిరత చేసుకోవడానికి అంతా కాంగ్రెసును బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. స్థానికకాంగ్రెసు నాయకుడు మొవ్వా వీరారెడ్డిగారి అభివందనాలతో సభ ముగింపబడింది.

అల్పాహార విందు అనంతరం చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలుసపరివారంగా చుండూరు వెళ్ళారు

చుండూరు

నాగభూషణ రెడ్డిగారి నాయకత్వాన మేళతాళాలతో ప్రజలు నాయకులకు స్వాగతమిచ్చి 20 జతల ఎడ్లను పూన్చిన బండిపై ఊరేగించి కాంగ్రెసు నాయకులపట్ల తమ భక్తి ప్రపత్తులను ప్రదర్శించారు. గ్రామంలో జరిగిన బహిరంగ సభకు మంతెన వెంకట్రాజు గారు అధ్యక్షతవహించారు పంచాయితీబోర్డు తరఫున నాగభూషణరెడ్డి గారు నాయకులకు సన్మాన పత్రము సమర్పించారు గ్రామం తరఫున 1116/-రూ॥ లు కాంగ్రెసు నిధికి విరాళమివ్వబడింది పరిసరగ్రామమైన కొరుమూరు వారి పొలం తరఫున కొల్లి వరపాడ్డిగారు 200/-లు లు కాంగ్రెసు నిధికి విరాళ మిచ్చారు తరువాతి సభలో, చంద్రమౌళి సంజీవరెడ్డి గారలు ప్రసంగిస్తూ పక్కా ప్రాంతాల అభివృద్ధిని కాంగ్రెసు తప్పనుకో పార్టీ సాధించలేదని కనుక వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును బలపరచండని విజ్ఞప్తి చేశారు చంద్రమౌళిగారి గౌరవార్థం విందార్పాటు చేయబడింది. అనంతరం నాయకులు పలివేరు గ్రామానికి వెళ్లారు

పలివేరు

గ్రామ ప్రజలు, మేళతాళాలతో నాయకులకు ఘనస్వాగతి మిచ్చారు. పంచాయితీబోర్డు అధ్యక్షులు అప్పిరెడ్డిగారి యింట్లో విందు యేర్పాటు చేయబడింది. గ్రామమధ్యలో ప్రత్యేకంగా నిర్మింపబడిన పందిరి క్రింద మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన సభ జరిగింది. పంచాయితీ బోర్డు తరఫున సన్మానపత్రం సమర్పింపబడింది గ్రామప్రజల తరఫున 1000/-లు కాంగ్రెసునిధికి విరాళమివ్వబడింది మంత్రి చంద్రమౌళిగారు సభలో ప్రసంగిస్తూ, గ్రామాల అభివృద్ధికి పంచాయితీలు కృషిచేయాలని ఉద్బోధించారు. ప్రతి చిన్న పనికి ప్రభుత్వంపై ఆధారపడతగదన్నారు. పల్లెలకు, పేద ప్రజానీకానికి, రైతులకానికి మాతృసంస్థవంటి కాంగ్రెసును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, ఆహార వస్త్రముల కరవు నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. కాంగ్రెసు సంస్థ విషయమై ప్రస్తావిస్తూ రంగా, ప్రకాశంవంటి నాయకులు యీ సంస్థను విడనాడి పోవడం విచారకరమని, అయితే వెదరింపులకు జడియిడం అసంభవమని ఎంతమంది వల్లిజా, కాంగ్రెసు సంస్థ చిరస్థాయిగా నుండగలదని అన్నారు అనంతరం, చంద్రమౌళి సంజీవరెడ్డిగారలు పవరివారంగా యడ్లపల్లి గ్రామం వెళ్లారు

యడ్లపల్లి

గ్రామప్రజల తరఫున అలపాటి వెంకటరామయ్యగారి నాయకత్వాన బ్యాండు నాయిబ్యాలతో నాయకులకు స్వాగతివ్వబడింది. గాంధివిగ్రహం వద్ద, మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలకు పంచాయితీబోర్డు తరఫున సహకారసంస్థ తరఫున పాతరెడ్డిపాలెం తరఫున సన్మానపత్రాలు సమర్పింపబడినవి గ్రామం తరఫున ప్రదేశ్ కాంగ్రెసుకు అలపాటి వెంకట్రామయ్యగారు 1116/-రు॥ లు విరాళం యిచ్చారు చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ, యీ గ్రామానికి చేయగల సహకార్యాలన్నీ చేయజాలకపోయినందుకు విచారం తెలిపారు సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, చిన్న చిన్న సంస్థానాలన్నింటిని ఏకంచేసి భారతదేశాన్ని సుస్థిరం చేసిన సర్దార్ పటేలుకు జోహార్లర్పించారు

కమ్యూనిస్టులను విమర్శిస్తూ, తెంగాలులో హత్యలు చెలరేగి 85 లక్షల మంది చచ్చిపోతున్న సమయంలో, బ్రిటిష్‌వారికి మిత్రులుగా మెలగినవారే యిప్పుడు నెహ్రూ ప్రభుత్వాన్ని నిందిస్తూ, పనెమ్మలు ప్రారంభించి ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు కాంగ్రెసుకంటే మరో పార్టీకి ఓటు చేసి, ఓటు హక్కు వృథా చేసుకొన్నట్లేనని అన్నారు.

రాత్రి మున్నా సత్యనారాయణగారి యింట్లో విందార్పాటు చేయబడింది అనుకున్నాడు అనగా 8 వ తేదీన చంద్రమౌళి సంజీవరెడ్డిగారలు దుగ్గిరాల గ్రామం వెళ్లారు.

దుగ్గిరాల

స్థానిక కాంగ్రెసు నాయకుడు వెనిగళ్ల సత్యనారాయణగారి నాయకత్వాన, బ్యాండు నాయిబ్యాలతో ప్రజలు స్వాగతమిచ్చారు. గ్రామప్రజల తరఫున, హైస్కూలు ఉపాధ్యాయుల తరఫున, సన్మానపత్రాలు సమర్పింపబడినవి. గ్రామంతరఫున మన్నగల్ల సత్యనారాయణగారు 1116/-రు. ॥ కాంగ్రెసుకు విరాళం యిచ్చారు. పెనుమూడి, చిలకలపూడి గ్రామస్థులు 500/-॥ విరాళమిచ్చారు బోర్డు హైస్కూలులో వీలం పంటవద్ద గారు చంద్రమౌళిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సభలో చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ, ప్రభుత్వం ప్రజలు కోరకే భారం పోవాలని అన్నారు. కాంగ్రెసు స్వరాజ్యం సంపాదించిపెట్టిన సంస్థ ఇది ప్రజాసంస్థ అంతా కాంగ్రెసుకే బలపర్చాలని అన్నారు.

సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తు దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు కాంగ్రెసులో తిరిగి ప్రవేశించడం సంతోషదాయకమని అన్నారు. బలరామకృష్ణయ్యలాంటి మిత్రులు తమతిప్పు తెలుసుకొని కాంగ్రెసులో తిరిగి చేరినందుకు వారిని అభివందిస్తున్నాను అని అన్నారు. "రంగాగారు ఏదో కొత్త పార్టీ పెట్టి దానికి ఆయన అధ్యక్షుడై కార్యదర్శిని ఎవరినో ఒకరిని తీసుకొంటే ఆయనకు చాలు" ఇలా వ్యక్తి ప్రాధాన్యంతో పార్టీలను యేర్పాటు చేయడం దేశానికి అరిష్టదాయకమైనది. ఇప్పటికి దేశంలో 17 పార్టీలున్నాయి ఎన్నికలఅనంతరం యివన్నీ అంతరించేవే, మిలచేది ఒక్కకాంగ్రెసు మాత్రమే" అని రెడ్డిగారు హెచ్చరించారు జంపాల నరసింహంగారి సందాలతో సభ ముగిసింది.

తిరువారి ఉభయులూ హైదంపూడికి వెళ్లారు గ్రామస్థులు 501/- రు॥ లు కాంగ్రెసుకు విరాళమిచ్చారు. చంద్రమౌళి, సంజీవరెడ్డి గారలు సభలో ప్రసంగిస్తూ దీనదాళ్లి పరిస్థితి కారుపడ్డప్పుడే దేశం బాగుపడ్డట్టని కాంగ్రెసు ప్రభుత్వం దీనప్రజల నీతి బాగుపరచుటకు పూనుకున్నదని దీనవారంతా కాంగ్రెసు సమ్మతులని అన్నారు. తిరువాతి పెరికలపూడి వెళ్ళారు.

పెరికలపూడి

గ్రామప్రజలు చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలకు స్వాగతమిచ్చి కాంగ్రెస్ నిధికి 701/- లు విరాళమిచ్చారు సభలో సంజీవరెడ్డిగారలు మాట్లాడుతూ, కాంగ్రెసుకే బలపర్చండని విజ్ఞప్తిచేశారు గోగులపాటి కృష్ణమూర్తి గారేర్పాటుచేసిన అల్పాహార విందులో పాల్గొని పెదపాలెం వెళ్ళారు. గ్రామప్రజలు పుర్రుంబాక శ్రీరాములుగారి నాయకత్వాన స్వాగతమిచ్చారు హైస్కూలు భవనం ఎదుట ప్రత్యేకంగా నిర్మింపబడిన పందిరిలో మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన సభ జరిగింది. సభకు స్థానిక ప్రముఖోద్యోగులు, పెద్దకూరుడు ప్రజలు వచ్చారు పొదుల తరఫున చంద్రమౌళి సంజీవరెడ్డిగారలకు పూరా శ్రీనివాసరావుగారు సన్మానపత్రాలను సమర్పించారు గ్రామస్థుల తరఫున వాళ్ళిరెడ్డి వెంకటప్పయ్యగారు 1000/-లను చినపాలెం తరఫున పెమ్మసాని కమలేశ్వరరావుగారు 1116/- లను రెడ్డిపాలెం గారి రెడ్డిగారు 445/- గ్రామ కాంగ్రెసు 10/- లు న్నూ రేవేంద్రపాడు తరఫున చల్లపల్లి అదెయ్యగారు రూ. 300/-లన్ను పెదకొండూరు తరఫున నూతక్కి శ్యామసుందరపాలెడ్డిగారు 50/- పెదకొండూరు తరఫున ఒక్కపాని సత్యనారాయణగారు 500/- రామచంద్రపురం కర్రి వెంకటరెడ్డిగారు116/-లు పేరులపాలెం తరఫున 116/-లు మరి కావు బుల్లెయ్యగారు 600/-లనూ మరి కొందరు ప్రముఖులు కాంగ్రెసు నిధికి విరాళాలు సమర్పించారు సభానంతరం లాంచీలో కృష్ణాపాదజాటి మంత్రిగారు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు సపరివారంగా వల్లభాపురం వెళ్లారు పంచాయితీబోర్డు అధ్యక్షుడు లంకిరెడ్డి లక్ష్మారెడ్డిగారు సన్మాన పత్రమును, గ్రామం తరఫున రు 1116/-లున్నూ సమర్పించారు

అనంతరం జరిగిన సభలో పాల్గొని అనంతరం మున్నంగి గ్రామం వెళ్లారు కాసు బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది తుళ్ళూరు పట్టణ ప్రజలు విశేషంగా సభకు వచ్చారు పంచాయితీబోర్డు తరఫున సన్మానపత్రం గ్రామం తరఫున 801/-లు సమర్పింపబడినవి

స్థానిక రైతు ప్రముఖుడు బొంతు బసివిరెడ్డిగారు చంద్రమౌళి సంజీవరెడ్డి గారలకు అల్పాహారవిందుచేసి కాంగ్రెసు నిధికి 116/-లు విరాళ మిచ్చారు అదటినుండి తూములూరు వెళ్లారు. గ్రామం తరఫున మర్రి సురవరెడ్డిగారు 1116/-లు కాంగ్రెసుకు సమర్పించారు. పంచాయితీబోర్డు తరఫున స్వాగతపత్రం సమర్పింపబడింది సభలో చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలు ప్రసంగిస్తూ, కాంగ్రెసు అదర్శాలను విశదపరచారు అటమండి కొల్లిపరగ్రామం వెళ్లారు. అనుకు రామిరెడ్డిగారు గ్రామం తరఫున సన్మాన పత్రమును రు. 1116/-లు కాంగ్రెసు నిధికి సమర్పించారు స్థానిక హైస్కూలు ఆవరణలో సభ యేర్పాటు చేయబడింది

అమరువాడు అనగా 8 వ తేదీ ఉదయం చంద్రమౌళి, సంజీవరెడ్డి గారలు రేపల్లె తాలూకాలో పర్యటనార్థం బయలుదేరి వెళ్లారు.

జనరల్ రిడ్జివే చర్య

(1 వ పేజీ తరువాయి)

తటస్థ ప్రాంతంలో సాయుధపదాతి సైన్యదళం ఉన్నట్లు వచ్చిన వార్తలను పరిశోధించడానికి కమ్యూనిస్టులను నిన్న వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

రిడ్జివే ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది:

"కేసాంగ్ ప్రాంతంలో సాయుధ కమ్యూనిస్టు సైనికులు ఉన్న విషయం ఫొటోగ్రాఫులవల్లను, షీల్డ్ స్లిప్‌వల్లను అని ఋజువయినది"

తిరిగి సంజాయిషీ చెప్పకుండ, తిరిగి అట్టి చర్యలు జరుగకుండ కమ్యూనిస్టులు హామీ ఇచ్చినట్లయితే వారితో సంభాషణలు పునః ప్రారంభించడానికి సమితి ప్రతినిధులు సంసిద్ధంగా ఉన్నారని రిడ్జివే తెలియపరిచారు కమ్యూనిస్టు సైన్యాధిపతులసమాధానానికై వేచిఉన్నట్లుకూడా ఆయన తన సందేశంలో వ్రాశారు.

అడ్మిరల్ జాయ్ సందేశం

సమితి ప్రతినిధివర్గ నాయకుడు అడ్మిరల్ జాయ్ తూర్పుజాన ప్రధాన కమ్యూనిస్టు ప్రతినిధి' జనరల్ కామ్ ఇర్‌కు రేడియో టెలిఫోన్ ద్వారా ఒక సందేశం పంపారు దానిలో సమితి ప్రతినిధులు ఉన్న తాధికారులు ఉత్తర్వులేవీ పర్యంతం సమితి రక్షణ శ్రేణి వెనుకకే ఉంటారని ఆయన తెలియపరిచారు. జనరల్ రిడ్జివే కమ్యూనిస్టు సైన్యాధిపతులకు టైర్ లెవ్ ద్వారా పంపిన సందేశం పరిశీలించమని కూడా జనరల్ కామ్ ఇర్‌ను ఆయన కోరారు.

ఉత్తరకొరియా వ్యాఖ్య

లండన్, ఆగస్టు 8

కేసాంగులో జరుగుతున్న యుద్ధ విరమణ సంభాషణలపై వ్యాఖ్యానిస్తూ ఉత్తరకొరియా కేంద్ర వార్తాసంస్థ ఇలా ప్రకటించినది:— "యుద్ధ విరమణ సంభాషణలు సఫలంకావాలనే కోరిక అమెరికన్ ప్రతినిధులకు లేదు అందువల్లనే రాయబారాలను భగ్నం చేసే ప్రయత్నంలో వారు ఎన్నో పర్యాయాలు కమ్యూనిస్టులను బెదరడం జరిగినది. ఈ రాయబారాలలో ఉభయపక్షాలవారికి సమానమైన హక్కులు ఉండాలనే సిద్ధాంతాన్ని కూడా వారు అతిక్రమించారు ఇదే దృక్పథంతో ఉత్తర కొరియాకుండే శాంతిభావాన్ని చిందేసే ప్రయత్నం అడ్మిరల్ జాయ్ తిట్టే ప్రాంతి నిర్మాణానికి కొన్ని ప్రతిపాదనలు చేశారు. కొరియాలో దురాక్రమణ చర్యలు కొనసాగించి దూరప్రాచ్యంలో తీవ్రత విషమింపచేయడమే అమెరికా లక్ష్యం."

కమ్యూనిస్టు ప్రతినిధుల వైఖరి

టోకియో, ఆగస్టు 4: ఈ రోజున కేసాంగులో జరిగిన యుద్ధవిరమణ సంభాషణలలో కూడా కమ్యూనిస్టు ప్రతినిధుల వైఖరి మార్పు కొంచెమేనని తోడికొడ్డుకు అధికారిత్వ ప్రకటన జరిగినది. ఉభయపక్షాలవారికి సంతృప్తికరమైన విధంగా తటస్థప్రాంతం ఏర్పాటు చేయడానికై సమితి ప్రతినిధులు కొత్తప్రయత్నాలు చేశారనీ, అవికూడా నిరర్థకమైనవనీ అప్రకటనలో ఉన్నది కేసాంగుప్రాంతంలో సాయుధ కమ్యూనిస్టు సైనికులు ఉండడంపై అడ్మిరల్ జాయ్ తన ఆక్షేపణ తెలియపరిచారట. అనంతరం సంభాషణలను వాయిదా వేయడమైనది

88 వ అధికారిక లేఖకు ఉత్తరంగా ఇప్పటి యుద్ధరంగాన్ని అనుసరించి, తటస్థప్రాంతం ఏర్పాటు చేయడానికి సమితి ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను కమ్యూనిస్టు ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ కామ్ ఇర్ నిరాకరించినట్లు బకైజాన వార్తాసంస్థ తోకియో ప్రకటించినది

లియాఖత్ అలీఖాన్‌కు నెహ్రూ సమాధానం

(1-వ పేజీ తరువాయి)

మరో అందుకు అయివుండడానికి వీలు లేదు కాగా, ఇవి జరిగిన కొద్దిరోజులకు అనగా జూలై 8 వ తేదీన, ఈ విషయాన్ని మేము విక్యరాజ్యసమితి పరిశీలకులకు నివేదించాము జూలై 7 వ తేదీకి పటాలం రవల్పిండి చేరుకుంది. అంతవరకు మా సైన్యాలను మేము కదిలించనే లేదు మా సైన్యాలను కదల్చడానికి ప్రారంభించిన తేదీ కూడా చెబుతాను. అది జూలై 10-పరిహద్దులదరికి సైన్యాలను మేము కదిపామంటే అది కేవలం ఆత్మరక్షణ కోసమే అని నిరూపించడానికి ఇంతకంటే వేరే తార్కాణం అవసరం" అని పండిట్ నెహ్రూ స్పష్టంచేశారు

కాలనీటి సంపర్కం తగాదా విషయమై మీరు చేసిన ఆరోపణకూడా అసందర్భంగానే వుంది. యీ విషయమై మేము చేసిన ప్రతిపాదన నిర్దిష్టంగా వుండడమేగాక అభిప్రాయ భేదాలున్నప్పటికీ ఎంతెయ్యాలో అదికూడా అందులో మేమూహించి చివుతున్నాము. మా ప్రతిపాదనను మీరు మారుమాట లేకుండా తిరస్కరించడంవల్ల ఆ సూచనను మేము విపులీకరించడానికి కూడా అవకాశం లేకపోయింది.

ఈ కాలనీటి తగాదా, కాందిశీక ఆస్తి వివాదం ఈ రెండు సమస్యలనుకూడా పక్షపాతమైన న్యాయవిచారణకు వదలడానికి మేము ఇప్పటికీ సిద్ధంగానే వున్నాము.

ఇక మేము మీకు విన్నవించుకోగోరుతున్న ఆఖరుమాట ఏమిటంటే, శాంతిఅన్నది ముష్టి ప్రదర్శనాలతోను జేహాద్ ప్రచారంతోను దురాక్రమణకు త

రాష్ట్రవార్తలు

తిరుత్తని

ఈ ఊరువందలి శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆడికృత్తిక తెప్ప-ఉత్సవాలు, గత 27 వ తేదీ నుండి 8 రోజుల పాటు వైభవంగా జరిగాయి. అన్ని ప్రాంతాలనుండి వేలాదిగా యాత్రికులు వచ్చి స్వామివారికి పూలకావడులు, పాలకావడులు తెచ్చి సమర్పించి అర్చనలు చేశారు యాత్రికుల మూలంగా 50 వేల రూ॥ లు సమకూరినట్లు తెలుస్తున్నది. యాత్రికులకు ఆరోగ్యవసతులు కల్పించుటలో, పంచాయతీ బోర్డు అధ్యక్షుడు డి. మునిరత్నం నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సత్యనారాయణ గారలు ప్రత్యేక శ్రద్ధతీసుకొన్నారు. యాత్రికులకు తమవసతులు కల్పించుటలో దేవాలయాధికారి జి, దొరస్వామి గారు మంచి యేర్పాట్లు చేశారు. దక్షిణరైల్వే అధికారులు యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా రైళ్లు బడిపారు స్థానికబోర్డు హైస్కూలు బాలభటులు 70 మంది- యాత్రికులకు విశేషంగా తోడ్పడ్డారు

కొత్తపేట

పుత్తూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశము గత 25 వ యీ గ్రామంలో శ్రీ జయంతి టాకీసునందు జరిగినది శ్రీ ఇ దొరస్వామి మొదలిగాగల తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. కొన్ని తీర్మానములు అనంతరం కార్యవర్తివగ్రహంలో ఆగస్టు 19 తారీకున సర్వసభ్య సమావేశము జరుపుటకు తీర్మానించడమైనది

ఆత్మకూరు

ఈగ్రామము (కర్నూలుజిల్లా) లో శ్రీ మార్కండేయ ఎయిడెడ్ హయ్యరు ఎలిమెంటరీ స్కూలు ప్రారంభోత్సవము యీ 28 వ తేదీ ఉదయము జరుపబడినది గ్రామములోని అన్ని ప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయులు బాల బాలికలు కలసి ఊరేగింపు జరిపారు తదుపరి మాతృ పాఠశాల భవనమున యీ రెండు స్కూళ్ల డిప్యూటి ఇన్‌స్పెక్టరుగారగు శ్రీ బి. యస్ పోమయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. స్కూలు మేనేజరు శ్రీ యస్ రామచంద్రయ్యగారి వందన సమర్పణముతో సభముగిసింది

ప్రొద్దుటూరు

వ్యాపార సమాస్తాల సంఘ సమావేశం గత 29 వ బొగ్గవరపు సుబ్బరాయుడుగారి యింట ముత్యాల రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది బి ఎస్. ఆచార్యగారు కార్మికసంఘాల అవశ్యకతను గూర్చి ప్రసంగించారు పాములు 8 గంటలు మాత్రమే పనిచేసేటట్లు, మధ్యాహ్నపు విశ్రాంతి పాములు ఉద్యోగులకు తప్పక ఇవ్వడం చేటట్లు చూడమని లేబర్ ఇన్‌స్పెక్టరుగారిని కోరుతూ తీర్మానం చేశారు

ఈ తాలూకా పోలిటికుపార్టీ సమావేశం. పి. హెచ్ పద్మనాభ శాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. ప్రత్యేక అహ్వానంపై పోజరైన కడపజిల్లా పోషలిస్టుపార్టీ కార్యదర్శి బి. ఎస్. ఆచార్యగారు పోషలిస్టుల ఎన్నిక ప్రణాళికాంశాలను వివరించారు. ఎన్నికలలో పోషలిస్టుపార్టీ అభ్యర్థులచే పోటీచేయించేందుకు నిర్ణయించి, యిందుకుగాను ప్రజలవద్దనుండి భాగ్యమెంత సొమ్మును సేకరించాలని తీర్మానించారు

లక్కిరెడ్డిపల్లి

భారతి స్కౌట్సు, గైడ్స్ సంఘం, కడపశాఖ వారి యాజమాన్యాన యిక్కడ రాష్ట్ర సంయుక్త విద్యామాక కమిషనర్ వి. సుబ్రహ్మణ్యంగారు అనంతపూరు గంగమ్మగుడిలో క్లబ్‌మాస్టర్లకు శిక్షణ కేంద్రం నడిపారు గత 28 వ దా॥ ఆర్. తిప్పారెడ్డిగారు యీ కేంద్రాన్ని ప్రారంభించారు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆర్ సూర్యనారాయణగారు పతాక ప్రతిష్ఠ చేశారు ప్రేక్షకులకుగాను, 28 వ కార్యక్రమములు ఏర్పాటు చేశారు భారతి స్కౌట్సు సంఘ అధ్యక్షుడు పి వి వేంకటానందమూర్తి (జిల్లాకలెక్టరు) గారి ఆధ్వర్యాన సభ జరిగింది స్కౌటు పుస్తకము అదర్శాలను గూర్చి వి వేంకటానందమూర్తిగారు ప్రసంగించారు రాయచోటి బోర్డు హైస్కూలు విద్యార్థుల సేవకు ప్రశంసాపత్రాలను శ్రీమతి లక్ష్మీ వి వేంకటానందమూర్తిగారు పంచిపెట్టారు. జిల్లా కమిషనర్ పై అదినారాయణరెడ్డి, అసిస్టెంటు కమిషనరు ఎం గోపాలస్వామినాయుడు, జిల్లా కార్యదర్శి డి. ఎ. కోల్ గార్లు పుష్పవర్షం కురిపించారు. శిక్షణ ముగింపు సందర్భంలో స్కూళ్ల డిప్యూటి యిన్‌స్పెక్టర్ కర్నూగారు బాలభటులకు విధులను గూర్చి హితవులు చెప్పారు.

కర్నూలు

మద్రాసు పర్కిల్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టరు ఎస్ ఎస్. అనంతకృష్ణన్ గారు యిక్కడకు వచ్చిన సందర్భంలో ఈ జిల్లా తంతి తపాలాశాఖ వుద్యోగులు గత సాయంకాలం వారి గౌరవార్థం విందు జరిపారు ఇక్కడ పెద్ద పోస్టాఫీసులో అదనపు సిబ్బందిని నియమించమనీ, తమ సంఘభవన నిర్మాణానికి తమ సహాయం చేయమనీ సంఘ కార్యదర్శి అధికారిని కోరారు ఈ విషయాలను గూర్చి ఆలోచించగలమనీ, ప్రస్తుతం యిద్దరు సమాస్తాలను నియమించబోతున్నామనీ తెలిపారు జిల్లా పత్రికా విలేఖరులు అధికారిగారికి వినతి పత్రాన్ని సమర్పించారు.

ప్రభుత్వాధీన విద్యుత్ సంస్థలకు పరిహారం

స్థానిక సంస్థలకు మంత్రి గోపాలరెడ్డిగారి హితవు

కర్నూలు, ఆగస్టు 8: "విద్యుచ్ఛక్తి సంస్థలను జాతీయం చేయడానికి తలపెట్టిన పంచవర్ష ప్రణాళిక సమవరించి, రాష్ట్రంలో, ప్రైవేటు కంపెనీలు స్థానికసంస్థలు నిర్వహిస్తున్న విద్యుత్ సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటున్నది చట్టంలో విధింపబడిన నిబంధనల ప్రకారం వస్తు పరిహారం చెల్లిస్తున్నది అయినా కొన్ని పురపాలక సంఘాలు, వస్తుపరిహారం క్రింద ఎక్కువ మొత్తాలను సంపాదించాలన్న సంకల్పంతో హైకోర్టుదాకా వెళ్లినవి స్థానిక సంస్థలు, ప్రభుత్వము, రెండూ ప్రజలకు సేవచేసే కాబట్టి వస్తుపరిహారం విషయం అంత తీవ్రంగా గణించదగ్గది కాదు. ప్రస్తుతం యింతకన్నా నేనేమీ చెప్పజాలను" అని ఆర్థిక మంత్రి కొజవాడ గోపాలరెడ్డిగారు గత సాయంకాలం స్థానిక పురపాలక సంఘంవారి విజ్ఞాపనకు సమాధానమిస్తూ చెప్పారు

మంత్రి గోపాలరెడ్డిగారు నిన్న మధ్యాహ్నం ఉరవకొండనుండి యిటికి వచ్చారు. ప్రభుత్వోద్యోగులు, శాసనసభాసభ్యులు నిష్కర్షి వెంకటసుబ్బయ్య, జి వెంకటరెడ్డి, స్థానిక కాంగ్రెసు నాయకులు జి రామిరెడ్డి, మంచేర్ లేగ్, కె అంకిరెడ్డి, కొసుల తిమ్మయ్యగార్లు వారికి పుష్పమాలలు వేసి స్వాగతమిచ్చారు

పాలంత్రం, పురపాలక సంఘం వారు నిర్మించదలచిన దుకాణాలకు బస్సుస్థాండులో కంటస్థాపనచేశారు తదనంతరం, మునిసిపల్ హైస్కూలు హాలుకు వెళ్లి పురపాలక సంఘమువారిచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించారు పండిరి పుల్లయ్యగారు వినతిపత్రాన్ని చదువుతూ, ప్రభుత్వంవారు 1946 లో విద్యుచ్ఛక్తికి సంబంధించిన యంత్రములు కట్టడములు స్వాధీనపర్చుకుంటూ చేసుకున్న ఒప్పందం మేరకు యింకా పురపాలక సంఘానికి రావలసి వున్న రూ॥ లక్షలు యిప్పించాలనీ, నీటి పన్ను రాకు రూ॥ లక్షలు యిప్పించాలని మురుగుకాల్వ స్కీము ను ప్రధాన కార్యక్రమాల జాబితాలో చేర్చాలని మంత్రిగారిని కోరారు.

పాలారు ఆనకట్ట నిర్మాణానికి చిత్తూరు జిల్లాబోర్డు వ్యయం

మదనపల్లి ఆగస్టు 8 పాలారు నదిపై ఆనకట్టను కట్టేందుకు చిత్తూరు జిల్లావారు రు. 34,500/- యీరోజు నిర్ణయించుకొన్నారు ఈ ఆనకట్ట నిర్మాణానికి రు 69 వేలు వ్యయం అంచనా వేయబడింది మిగిలిన రు 34,500/-లు మైసూరు ప్రభుత్వం భరిస్తుంది. మైసూరు మహారాజావారు యీ విలలో పాలారు ఆనకట్టకు శంకుస్థాపన చేయనున్నారు

సంస్థానంలో రాజెన్‌బాబు కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 8 ఇండియా అభ్యుదయుడుగా కాకేంద్ర ప్రసిద్ధుడగు ఈనెల 29-వ తేదీనాడు హైదరాబాదుకు విజయం చేస్తున్నారు సంస్థానంలో వారు మొత్తం 6 రోజులుండి పంకల్పించుకొన్నారు రాజేన్‌బాబుగారు హైదరాబాదులో యీడు రోజులుండి, పెద్దాంబరు 1 వ బెరంగాబాదుకు వెళ్లుతారు అక్కడ బొంబాయి ప్రజా విద్యా సంఘంవారి సిద్ధార్థ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తారు. తర్వాత అజంతా, ఎల్లోరాలు చూచుకొని 8-వ తేదీనాడు ఢిల్లీకి వాపసు వెళ్లి పోతారు.

మద్దికెర

కర్నూలుజిల్లా వెనుకబడిన జాతుల సంఘ అధ్యక్షుడు ఎస్. శంకరయ్యగారి ఆధిపత్యాన యిక్కడ గత 30 వ బహిరంగసభ జరిగింది. తమ సంఘానికి రాజకీయాలతో సంబంధంలేదని శంకరయ్యగారు చెప్పారు. ఎస్ వాసప్ప (ఎం ఎల్. ఎ) గారు మాకు బడిన జాతులవారి కష్టాలను వివరించారు. ఆ సభలోనే పెరవలి పీర్కా అగ్రగ్రొక్కబడిన జాతుల సంఘాన్ని ఒక దానిని స్థాపించి దానికి అధ్యక్షుడుగా పి ఆంజనేయులు, కార్యదర్శిగా పి కృష్ణమూర్తిగారలను ఎన్నుకొన్నారు

గుంతకల్లు

గత 26 వ తేదీ పొయంకొలం అనంతపురం కలెక్టర్ టి జా జేక్యెస్ గారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో, పట్టణ వయోజన విద్యా సంఘం ఏర్పాటు చేయబడింది యీ సంఘానికి బి రామకృష్ణయ్యగారు అధ్యక్షులు, జి ఆర్ లింగంగారు ఉపాధ్యక్షుడు, మునిసిపల్ కమిషనర్ యస్. వి. జగ్గారావుగారు కార్యదర్శి.

మారాకపురం

48 గ్రామాలకు చెందిన 400 మంది పలకలు రాయడానికి కార్మికులు గత 26 వ స్థానిక పరిషత్ మందిరంలో యక్కలి రామయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు. వెంకటగిరి రాజాగారితోనూ, వారి ఏజెంట్లతోనూ, తమ యిబ్బందులు నివారణకుగాను సంప్రదింపులు జరపటానికీ, ప్రభుత్వం వద్దకు రాయబారం పంపేందుకు 15 మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఎన్నుకొన్నారు.

బొంబాయి లేఖ:

రాష్ట్ర శాసనసభకు దాక్షిణాత్యుని ఎన్నుకొనే ప్రయత్నం

ప్రదేశ్ కాంగ్రెస్ తోడ్పాటుకు పాటిల్ హామీ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

ఈ నగరంలో నివసించే జాతీయాత్యులలో నొకరిని ప్రాంతీయ శాసనసభకు ఎన్నుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

దాక్షిణాత్యులు సుమారు 60 మంది జూలై 29వ తారీఖున సాయంకాలం నివసిస్తున్న సమాజ భవనమున సమావేశమైనారు ఆ సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై ప్రాంతీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులును, నగర మేయరును అగు ఎస్ కె పాటిలుగారు వచ్చారు. కాంగ్రెసు అధ్యక్షులను పార్లమెంటుకు, శాసనసభకు, మునిసిపల్ కౌన్సిలుకు ఎన్నుకోవలసిన అవసరం కున్నదనియు, దాక్షిణాత్యులు చాల తెలివిగల వారనీ చాలకాలము గాంధిమహాత్ముని విశ్వసమును పొందియుండిన వారనీ అందరును ఏకమై తగిన అభ్యర్థులను నియోజించిన ప్రాంతీయకాంగ్రెసు సంఘము తోడ్పడగలదని పాటిల్ గారు చెప్పారు

"1946 లో శాసనసభకు రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నుకోబడిన సభ్యులలో కొందరు అసమర్థులు అయోగ్యులు ఉండిరని ఒప్పుకోవక తప్పదు. ఈసారైనను జాగ్రత్త మండలిని హెచ్చరించారు. రాగల ఎన్నికలకై, అభ్యర్థులను కాంగ్రెసువారు వరించునపుడు ముఖ్యము గమనూడుఅంశములను గమనించి పనిచేయించుకొన్నారు అని కాంగ్రెసునందు విశ్వాసము, అభ్యర్థియొక్క సమర్థత, అభ్యర్థియొక్క శీలము, కెయిలుకు వెళ్ళాలా, దేశమునకు సేవచేశారా అన్న అంశమును మాత్రము గమనించుట అని చిత్తము. తాక్షణము ఉ గలవారిలో కొందరు ఎన్నుకొనబడి గూడా కాంగ్రెసునందు విశ్వాసమును వదలుకొనియో, అసమర్థులుగ నుండియో పద్గుణమును ప్రదర్శింపకయో దేశమునకు కాంగ్రెసునకు, నియోజకవర్గములకు అపాదంగమును గల్గించారు" అని పాటిలుగారు చింతించారు. ఈ చింత ప్రధానమంత్రి నెహ్రూగారికి, ఉపప్రధానమంత్రియు, పార్లమెంటరీ బోర్డు కార్యదర్శులకుగనుండిన పట్టాభి సీతారామయ్యగారికి ఉన్నది.

"కాశ్మీరు పైన సుదీర్ఘంపబడిన మూడు లక్షణములను గలిగిన అభ్యర్థులను దాక్షిణాత్యులు నియోజించుకొన్నచో కాంగ్రెసు అంగీకరింపక తప్పదు. కాంగ్రెసు కెలుపలనుండి మరియొక పక్షములో చేరిన కాంగ్రెసు అభ్యర్థులు కాగుపడరు. లోపల ప్రవేశించియే కాంగ్రెసును సంస్కరింపవచ్చును."

"కాంగ్రెసుకు, గాంధిమహాత్మునికి ప్రతికూలముగ నవేక సంవత్సరములుండి ఆశ్చేపించుచుండిన డాక్టరు బి. ఆర్. అంబేద్కరుగారు కాబ్యాంగ పరిషత్తుకు కాంగ్రెసు సభ్యులచే వరింపబడ్డారు. రాజ్యాంగ పరిషత్తు పార్లమెంటుగ మారినమ్మట అంబేద్కరుగారు పార్లమెంటులో మంది దేశమునకు సేవ చేస్తున్నారు. అని చెప్పారు.

అనంతరం పాటిలుగారు సభవారి వద్ద సెలవు పుచ్చుకొని వెళ్ళారు పిదప సభకు కె ఎస్. రాయచంద్ర అయ్యరుగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడ్డారు రామచంద్ర అయ్యరుగారు ప్రస్తుతము జ్యూడిషియరు జనరల్ ఇన్స్యూరెన్సుకు జనరల్ మేనేజరుగ నున్నారు. వారు దాక్షిణాత్యులలో మాంబంతులు

చర్చలు జరిగినవి. పాటిలుగారు సభకు తెచ్చి ఉపన్యసించినంత మాత్రాన దాక్షిణాత్యులందరు కాంగ్రెసు అభ్యర్థులనే వరింప నిశ్చయించుకొన్నట్లు తీర్మానమేదీ కాలేదనీ అధ్యక్షులు కొన్ని ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

జూలై 29 సమావేశములో ముగ్గురు సమావేశకర్తలు ఎన్నికైనారు దాదరు, మాటుంగ, పయాను ప్రాంతాలలో నుండే దాక్షిణాత్య (ఆంధ్ర, కన్నడ, కేరళ, తమిళ) సంఘాలకు ఒక్కొక్క దానికి ఇద్దరో ముగ్గురో ప్రతినిధులు చొప్పున నియోజితమైన పిమ్మట వారందరు కలిసి మరియేఇరువురు సభ్యులనో చేర్చుకొనినపిమ్మట ఏర్పడు కేంద్రసంఘము ఆలోచించి పార్లమెంటుకు, ప్రాంతీయ శాసనసభకు, శీఘ్రపరిఆభరుగల జరుగనున్న మునిసిపల్ కౌన్సిలుకునకు దాక్షిణాత్య ప్రతినిధులనుఅభ్యర్థులుగ సూచిస్తుంది

పెంపెంబరు మధ్యకు రాజకీయ వాతావరణము నందు కొంతప్రమతి యేర్పడునని, కాంగ్రెసు, సోషలిస్టు, ప్రజాపక్షముల బలాబలములు కొంత వరకు తెలియగలవనీ నిశ్చితసమావేశమునకు వచ్చినవారు ఆశించారు.

ప్రజాపార్టీ బలం

ఎన్నికలు ఏవిధముగ జరుగనున్నవో ప్రజాపక్షము వారుకులను ఆచార్య కె బి కృపలానీగారి గుజరాతుపర్యటనను వలన కొంతపంచలనము కలిగింది. కాని ప్రజాపక్షమునకు బలమే మీ ఏర్పడలేదు. కాంగ్రెసు ప్రతినిధులు కొందరు ధ్వజాభిప్రాయములను అంశము కాంగ్రెసుప్రజాపక్షి తెలిసి ఉన్నవా కాంగ్రెసును కాంగ్రెసు సిద్ధాంతాలను బలపరచవలెనే గాని కాంగ్రెసును ధ్వంసము చేయరాదను అభిప్రాయమే బొంబాయి ప్రాంతమంతట, ముఖ్యముగ గుజరాతుప్రాంతమున, దృఢముగ నాటుకొని పోయినది కడచిన వారమున ఆహార-వ్యవసాయ మంత్రి కే ఎం మున్షీగారు బొంబాయి నగరంలో వుపన్యసించినపుడు, అట్టిఅభిప్రాయము స్పష్టమైనది.

బొంబాయి నగరమున ఏ రాజకీయ పక్షమువారుగాని ఇప్పటికి ఇంకను ప్రచారమున ఆరంభింపలేదు

పాకిస్థాన్ బెదరింపులు

పాకిస్థాను బెదరింపులు బొంబాయి ప్రాంతీయ ముసల్మానులకు ఆశ్చర్యమును, విషాదమును గలిగించినవి కొందరు భారత మంత్రివర్గము నందు తమకు ఆకుంఠితవిశ్వాసము కలదని ముఖ్యమంత్రి బి జి ఖేరు గారికిని, హోంశాఖ మంత్రి మొరార్జీ దేశాయి గారికిని తెలియజేశారు. హిందూ-ముస్లిము కలతలకు గడచిన ముప్పది సంవత్సరములలో బొంబాయి నగరం ఎంతో అపకీర్తిపొందియుండినను, యీ విపరీతపు పరిస్థితులలో ముస్లిములు భారతపక్షమునే ఉంటారని, హిందువులతో కలిసి భారతముగిలిగి ఉంటారని తెలియచేయుటకు వీలున్నది.

బాలసరస్వతీ గ్రంథాలయ వార్షికోత్సవాలు

మహబూబ్ నగరులో సారస్వత కోలాహలం

హైదరాబాదు, జూలై 31: ఈ నెల 29, 30 తేదీలలో మహబూబ్ నగరం బాలసరస్వతీ గ్రంథాలయ వార్షికోత్సవాలు దిగ్విజయంగా జరిగాయి. ఈ ఉత్సవ సమావేశాల్లో తెలంగాణ వివిధ సారస్వతోపాసకులు కవులేకాక జిల్లాలోని వివిధ తాలూకాల కార్యకర్తలు, యువకరచయితలు కూడ పాల్గొన్నారు. స్థానిక మహిళామణులు కూడ యెక్కువ సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొన్నారు

29 వ తేదీ ఉదయం గ్రంథాలయ భవనంలో జరిగిన ప్రథమ సమావేశంలో గ్రంథాలయాధ్యక్షులు యం శాంతారావుగారు జిల్లా చారిత్రక ప్రశస్తిని వివరించి పెద్దాడ రామస్వామిగారిని సభాధ్యక్షుడిగ వహించవలసిందిగా ఆహ్వానించారు.

మరవరం ప్రతాపరెడ్డిగారు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రాచీన ఆంధ్ర బాబ్బయంలోని వివిధ కవుల పోకడలను వివరిస్తూ, వారి రచనలను పదకండని యువకులను హెచ్చరించారు.

గ్రంథాలయ కార్యకర్తలు గ్రంథాలయ భవనములకన్న గ్రంథములపట్ల, వాని సద్వినియోగముపట్ల యెక్కువ శ్రద్ధతో పనిచేయాలన్నారు. ప్రజా గ్రంథాలయములను నిర్వహించు నిర్వహణ విధానం వివరిస్తూ అని శాస్త్రీయంగా ఉండుటకు ట్రస్టీల నేర్పరచి వాటినిచట్టబద్ధంగా రిజిష్టరు చేయించి దేవుముఖ్యమనిన్ని, లేకుంటేఅవిస్వార్థ శక్తుల చేతుల్లో ధ్రువం కాగలవనీ అన్నారు.

సభాధ్యక్షులు తమ ప్రసంగంలో నేటి భిన్నాభిన్నమైన ఆంధ్రరాష్ట్ర ఐక్యతకు, అవసరంపడితే, ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేయుటకు కూడ నేటి యువకులు సిద్ధం కావాలన్నారు.

ఆంధ్రుడు దేశంలో నేకాదు, యీ ప్రపంచంలో రుమూలల ఉన్నా, వారు మన ఆత్మీయులుగా ప్రతి ఆంధ్రుడూ భావించాలంటూ, సాగరేయ (ఉత్తర సర్కారు) పూర్వ తేయ (కాయలసీమ) తెలంగాణలందరూ ఒక్కటే కావలసిన అగత్యాన్ని నిరూపించారు

అప్పుడప్పుడు వివిధ ప్రాంతములందలి విశ్వాసవేత్తలను రావించి, సమావేశాలద్వారా వివిధ ఉత్తమ విషయములను తెలుసుకుంటూ, ప్రజానీకానికి తెలియ చేయాలన్నారు గ్రంథాలయ నిర్వాహకులు వారానికొకసారయినా సభ్యులకు గ్రంథములను యిండ్లకు వెళ్ళి అందించేపద్ధతి అవలంబించియెడల స్త్రీలు గూడ విద్యుస్సీమలకు కాగలభాగ్యం పట్టగలదన్నారు

ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి పులిజాల హనుమంతరావుగారు తమ ప్రసంగంలో అం. శా. పరిషత్తు వివిధ పరీక్షలద్వారానూ, వయోజన పాఠశాలల్లద్వారానూ తెలంగాణ పాలి మేరల్లో నేకాక బొంబాయి ఆంధ్ర ప్రాంతములందుకూడ విద్యా ప్రచారము, నిరక్షరాస్యతా నిర్మూలనము చేసిన విధాన విజయాలను విపులంగా వివరించారు

ప్రభుత్వ వైఖరిని గురించి ప్రసంగిస్తూ ప్రాంతీయ భాషయను తెనుగు పట్ల విద్యాశాఖవారు తమ వక్రవైఖరి నే చూపుతున్నారన్నారు ప్రాథమిక పాఠశాలల్లో హిందీప్రవేశపెట్టడము అవసరం లేదన్నారు. పాఠ్యగ్రంథము నిర్ణయంపట్ల జరిగిన అందోళనను విచారణకు పెట్టుతానన్నారు విద్యాశాఖకు లేకపోయిందన్నారు.

దేవులపల్లి రామానుజరావుగారు తమ ప్రసంగంలో తెలంగాణ అంతటిలోకి నిన్న మొన్నటి వరకూ వివిధ పండితులకు, వివిధ దేశ పండితే విజ్ఞాన పోషణతో అవరమైన సంస్థానములన్నీ మహబూబ్ నగరము జిల్లాలోనే వుండెడివని తూజిల్లా గర్వించవలసిన విషయం మన్నారు

వనకటి కాలములో కవులు, పండితులు ఆనాటి రాజులకు, సమ్మానాలకు దాసులై సమ్మానించిన చంద్రశేఖర విలాసములు, లేకున్న చంద్రశేఖర విలాసములు సృష్టించినారంటూ, ఈనాడు కవులూ, రచయితలూ, పార్టీ, వర్గాల అవ్వోన ఆదరాలకు లొంగి, విశ్వశ్రేయస్సే కావ్యపు ఆదర్శమన్న ప్రాచీన సిద్ధాంతాలను భంగపరచవద్దని హెచ్చరించారు దేశాన్ని, జాతిని ఉత్తేజపద్ధతులపై పురస్కరించవలసిందిగా కోరారు రసయితలేఅంటూ అలాంటి భాగ్యాతి కలవారు పార్టీలకు వశము కావద్దన్నారు

కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు వివిధ పత్రికలలో గ్రంథాలయాలు పలుమార్లు జనన మరణాలు పొందుతూ ఈ నాడు నామరూపాలు లేకుండా పోవుచున్నవంటూ భాషాభిమానులు, సారస్వతి సేవకులు వాటిని పునరుద్ధరించడం విధియై యున్నదన్నారు

దూపాటి వేంకటరమణాచార్యులు గారు మహబూబు నగరం జిల్లా ప్రాచీన వాఙ్మయ సంపదకు పుట్టినిల్లని వివరిస్తూ ప్రాచీనుల పవిత్రమైన తాళపత్ర గ్రంథములు, శాసనములు సేకరించి గ్రంథాలయాల్లో భద్రపరచవలయునని విజ్ఞప్తి చేశారు.

పొయంత్రం కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారి అధ్యక్షతను కవిసమ్మేళనం జయప్రదంగా జరిగింది ఈ కవిసమ్మేళనంలో దూపాటి

రావల్పిండి కుట్రకేసు

బహిరంగవిచారణ జరిపించమని పాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి

సికింద్రాబాదు, ఆగస్టు 8: రావల్పిండి కుట్రకేసును బహిరంగం విచారించమని పాకిస్థాను ప్రభుత్వాన్ని కోరుతూ అభ్యుదయ వర్గానికి చెందిన 20 మంది హైదరాబాదు న్యాయకులు సంతకాలు చేసి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

(1) స్పెషల్ ట్రిబ్యూనల్ విచారణ జరించి, సర్వమైన బహిరంగ విచారణ జరిపించమనీ, కేసు మామూలు కోర్టులో జూరర్లతోపాటుగా విచారించమనీ 3 తిమయి స్థం వచ్చిన డిఫెన్సు వకీలును పెట్టుకోడంతో సహా డిఫెన్సుకు అన్ని సౌకర్యాలూ కల్పించమనీ, 8. తిమ్రప్రతివాదులను తీయాలు చేసుకోవడానికి ముద్దాయిలకు తగినంత వ్యవధి, యి వ్యాలసీ అవాయకులు తిమ ప్రకటనలో కోరారు.

ఈవిజ్ఞప్తికి సంతకంచేసిన వారిలో యస్. యం కైసూర్య, జి. యం ప్రాన్ మొదలైనవారున్నారు

మాజీ మంత్రులకేసు మళ్ళీ వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 4: హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచి వారి ఆదేశానుసారం కొన్నాళ్ళ పాటు ఆపివుంచబడి వుండిన మాజీ మంత్రుల కేసు విచారణను సదరు డివిజన్ బెంచివారు తిమ వినుకటి అడ్జర్నిన్ మొన్న మొన్న తీసివేసుకొన్నందున ట్రిబ్యునల్‌కి ప్రత్యేక న్యాయమూర్తి మళ్ళీ తీసుకున్నారు. కాని, కాపీపు వాదనలు జరిగిన తిరువాతి డిఫెన్సు వకీలు ఫీర్‌పోయినారు వాయిదా కోరినందున కోర్టు వారు విచారణను 11 వ తేదికి వాయిదా వేశారు.

షోబుల్లా హత్యకేసు ముద్దాయి పాకిస్తానుకు పరారీ

హైదరాబాదు, ఆగస్టు 4. హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు ఖరిలింగా విడుదలైన మొనీర్ రజా (షోబుల్లాఖాన్ హత్యాకేసుముద్దాయిల్లో ఒకడు) పాకిస్తానుకు 'పరారీ' అయిపోయినట్లు సమ్మబడు తున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యల్ జి రాజవాడేగారు యివాళ పత్రికా రచయితల గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు

అతని విడుదలపైన సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోవడానికి అనుమతి కోరుతూ ప్రభుత్వం పెట్టుకున్న అర్జీ ప్రస్తుతం హైదరాబాదు హైకోర్టువారి పరిశ్రమానికి వేచివుంది.

హైద్రాబాదు జైళ్లలో 400 మంది కమ్యూనిస్టు ఖైదీలు

సికింద్రాబాదు, ఆగస్టు 4 కమ్యూనిస్టులని అనుమానియబడిన కారణం సుమారు 400 మంది యింకా హైద్రాబాదు సంస్థానం జైళ్లలో డిటెన్షను పరుచున్నట్టు తెలుస్తున్నది ఒకప్పటి లాటి డిటెన్యూల సంఖ్య 6 వేలకు మించి వుండింది

15 వ తేదీకి ఎన్నికల సంఘ సమావేశం

సికింద్రాబాదు, ఆగస్టు 4: హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు ఎన్నికల సంఘం తమెల 15-వ తేదీనాడు గాని, లేక ఆదరిదాపుల్లో గాని సమావేశం కానున్నట్లు తెలుస్తున్నది.

ఈనెల 12-వ తేదీనాటి సమావేశంలో కాంగ్రెసు కార్యవర్గంవారు ఈ ఎన్నికల సంఘ నిర్మాణాన్ని ధ్రువపరుస్తారు అటుపిమ్మటనే దానికి అధికారాలోచా లభిస్తుంది.

మామూలు తంతు, ముగించుకున్న పిమ్మట ఈ సంఘంవారు ఎన్నికలకు నిలువ దలచుకున్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తారు.

వేంకటరమణాచార్యులు, పులిజాల హనుమంతరావు, పెరవలి లింగయ్యశాస్త్రి, శేషపంతుల నృసింహశాస్త్రి గడియారం రామకృష్ణశర్మ, సురవరం ప్రతాపరెడ్డి గార్లవంటి తెలంగాణా పండితి కవులే కాక జిల్లాలోని యువక అభ్యుదయకవులుకూడ విశేషంగా పాల్గొన్నారు

రాత్రి జరిగిన మహబూబు నగరం జిల్లా ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యకర్తల సమావేశానికి దాదాపు 80 మంది వివిధ తాలూకా కార్యకర్తలు హాజరైనారు దేవులపల్లి రామానుజరావు, పులిజాల హనుమంతరావుగార్లు ప్రభుత్వము పరీక్షలు ఆమోదించిన విషయంలో వివిధ జిల్లా విద్యాశాఖాధిగార్లను తామకలసి ప్రభుత్వపు టుత్తర్వులందినదీ లేనిదీ తెలుసుకో దలచివామన్నారు. పల్లెటూళ్ళలో విద్యావ్యాప్తి చక్కగా, విరివిగా జరుగుటకు పరిషత్తు కార్యకర్తలు, పరిషత్తు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు కృషిచేసి ఈ ప్రణాళిక చక్కగా సాగునట్లు కృషి చేయవలసిందని కోరారు

80 ఉదయం జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం గడియారం రామకృష్ణశర్మగారి అధ్యక్షతను జరిగింది దాదాపు 40 మంది వివిధప్రాంతాల కార్యకర్తలు పాల్గొన్నారు కార్యదర్శి అభిరందవాలతో జయప్రదంగా సమావేశం ముగిసింది.

కడప జిల్లాలో ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు

కడప, ఆగస్టు 8. అనువైనపొలాలు కలిగి తెలివి తేటల గల రైతులు సహకారంతో, తక్కువ పద్ధతిలో వ్యవసాయాన్ని సాగించే ఉద్దేశం ప్రభుత్వం యీ జిల్లాలో, కొన్నిచోట్ల రిజస్టర్లు ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పుటకు ఒక స్కీము తయారు చేసింది ఈస్కీము ప్రకారం రైతుకు 250/- రూ॥ లకు మించకుండా ప్రభుత్వం ధనసహాయం చేస్తుంది ఇలాంటి కొన్ని ఆదర్శ క్షేత్రాలలో వ్యవసాయారంభానికి చేయవలసిన పనులు జరుగుతున్నవని, మరికొన్ని పొలాలలో ఎరువులకు ఉపయోగపడే చెట్లు వేయబడినవని జిల్లా వ్యవసాయాధికారిగారు తెలిపారు జిల్లా వ్యవసాయాధికారి శిక్షణపై శిక్షకులుగారు యీ దిగువ వారిని ఆదర్శ రైతులుగా ఎంచారు వై. యస్ సి. కొండారెడ్డి (పులివందల) బి బి రమణారావు (సిద్ధవటం తాలూకా) పి శేషయ్య (రాయచోటి తాలూకా) జి పెద్దరెడ్డి (కడప తాలూకా) బి కొండారెడ్డి (కమలాపురం తాలూకా) వై. శేషప్పనాయుడు (బద్వేలు తాలూకా) యం. పరోత్తమరెడ్డి

రేడియో

ఆగస్టు 7 మంగళవారం

విజయ వాణి

ఉ॥7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 అంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీపాఠశాల మన వసతిశాలను అనుసరించి క్రమసంగీతం ఎన్ జాంయ్య 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వారక కవిత్రయము ఎర్రాప్రగడ క్రమసంగీతం సంగీత కవిరాజీతులు అన్నమయ్య కమసంగీతం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు నగరమలు గాథలు పెకింగ్ క్రమసంగీతం పి ఎస్ మందరం బృంద గానము కృష్ణ చిన్నమలుద్వారా చరిత్ర ఆలోచనా ధర్మ శాసనములు క్రమసంగీతం

సా॥5 30 పి పి మ్యాజిక్కి 6 అంగ్లమున వార్తలు 6-10 స్థానిక క్రమవసరాలు వాణిజ్యవార్తలు 6-20 పిలకుండి, (బి) ఆల్ ఇండియా రేడియో 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి అడుగులే అందువారు కృష్ణ పిలుపులు క్రమసంగీతం కరణ వాణిజ్యవార్తలు 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మూరదాన్ కథ వారక గోష్ఠిగానం 7-30 సంగీత కచేరి 7-45 త్రిపురాణి (బి) పిలుపులు శ్రీ అక్కమ్మకథ కథనం. విశాఖ 8 వారా జగన్నాథ దేవస్థల కమిటీలా 8-30 పి పి మ్యాజిక్కి 8-40 వారా జగన్నాథ దేవస్థల కమిటీలా 9 అంగ్లమున వార్తలు 9-15 అంగ్లమున క్రమసంగీతం 9-30 మూగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥7 స్వాగతము 7-30 సుప్రభాత అలీ మీరాకి సుందరం 8 అంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీపాఠశాల మన వసతిశాలను అనుసరించి క్రమసంగీతం ఎన్ జాంయ్య 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వారక కవిత్రయము ఎర్రాప్రగడ క్రమసంగీతం సంగీత కవిరాజీతులు అన్నమయ్య కమసంగీతం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు మద్రాసు 4-30 పాఠ్యాత్మక సంగీతం (బి).

సా॥ 5-30 చిత్తూరు గోపాలకృష్ణన్ కమెడియా పి అంగ్లమున వార్తలు 6-10 స్థానిక క్రమసంగీతం 6 20 పి ముందరి 7 ఎన్ పి కిట్టప్ప (బి) 7-30 కమిలమున కార్యక్రమం 7-45 పాత్రూర్ ఎ పి సుబ్రహ్మణ్యం తిరుచి నుండి 9 అంగ్లమున వార్తలు 9 15 హిందీపాఠము 9 30 (బి) వరకు 10 వాద్య సంగీతం (బి) వి వాద్యము కమెడియా పి కె రాధాకృష్ణ వేణువు కె సుబ్రహ్మణ్యం వీణ వి కె సుబ్రహ్మణ్యం కాశస్వరం 10-30 మూగింపు

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగువార్తలు 7.15 ఉదయగానము (బి) ఎస్. అలిక పి. ఎస్. మోహన 7-30 (ఎ) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము మన వసతిశాలను అనుసరించి క్రమసంగీతం ఎన్ జాంయ్య 1 గీతమాధిక (బి) 1-30 (ఎ) వరకు 1.40 ఏలిక సంగీతం (బి) మదనమాల హొమ్మది పాప్సులర్ 1-50 తెలుగువార్తలు 2 పాఠంగి విలయ విద్యానుకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వారక కవిత్రయము ఎర్రాప్రగడ క్రమసంగీతం సంగీత కవిరాజీతులు అన్నమయ్య క్రమసంగీతం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు నగరమలు గాథలు పెకింగ్ క్రమసంగీతం పి ఎస్ హోమనందరం బృందగానము కృష్ణ చిన్నమలుద్వారా చరిత్ర ఆలోచనా ధర్మ శాసనములు క్రమసంగీతం

సా॥ 5 30 (ఎ) వరకు 6 20 సాయం సంగీతం (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి అడుగులే అందువారు కృష్ణ పిలుపులు క్రమసంగీతం కరణ వాణిజ్యవార్తలు 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మూరదాన్ కథ వారక గోష్ఠిగానము 7-30 సంగీత కచేరి త్రిపురాణి (బి) పిలుపులు శ్రీ అక్కమ్మకథ కథనం. విశాఖ 8 వారా జగన్నాథ దేవస్థల కమిటీలా 8-30 పి పి మ్యాజిక్కి 8-40 వారా జగన్నాథ దేవస్థల కమిటీలా 9 అంగ్లమున వార్తలు 9-15 అంగ్లమున క్రమసంగీతం 9-30 మూగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥7 స్వాగతము 7-30 సుప్రభాత అలీ మీరాకి సుందరం 8 అంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీపాఠశాల మన వసతిశాలను అనుసరించి క్రమసంగీతం ఎన్ జాంయ్య 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వారక కవిత్రయము ఎర్రాప్రగడ క్రమసంగీతం సంగీత కవిరాజీతులు అన్నమయ్య క్రమసంగీతం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు మద్రాసు 4-30 పాఠ్యాత్మక సంగీతం (బి).

సా॥ 5-30 చిత్తూరు గోపాలకృష్ణన్ కమెడియా పి అంగ్లమున వార్తలు 6-10 స్థానిక క్రమసంగీతం 6 20 పి ముందరి 7 ఎన్ పి కిట్టప్ప (బి) 7-30 కమిలమున కార్యక్రమం 7-45 పాత్రూర్ ఎ పి సుబ్రహ్మణ్యం తిరుచి నుండి 9 అంగ్లమున వార్తలు 9 15 హిందీపాఠము 9 30 (బి) వరకు 10 వాద్య సంగీతం (బి) వి వాద్యము కమెడియా పి కె రాధాకృష్ణ వేణువు కె సుబ్రహ్మణ్యం వీణ వి కె సుబ్రహ్మణ్యం కాశస్వరం 10-30 మూగింపు

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగువార్తలు 7.15 ఉదయగానము (బి) ఎస్. అలిక పి. ఎస్. మోహన 7-30 (ఎ) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము మన వసతిశాలను అనుసరించి క్రమసంగీతం ఎన్ జాంయ్య 1 గీతమాధిక (బి) 1-30 (ఎ) వరకు 1.40 ఏలిక సంగీతం (బి) మదనమాల హొమ్మది పాప్సులర్ 1-50 తెలుగువార్తలు 2 పాఠంగి విలయ విద్యానుకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వారక కవిత్రయము ఎర్రాప్రగడ క్రమసంగీతం సంగీత కవిరాజీతులు అన్నమయ్య క్రమసంగీతం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు నగరమలు గాథలు పెకింగ్ క్రమసంగీతం పి ఎస్ హోమనందరం బృందగానము కృష్ణ చిన్నమలుద్వారా చరిత్ర ఆలోచనా ధర్మ శాసనములు క్రమసంగీతం

సా॥ 5 30 (ఎ) వరకు 6 20 సాయం సంగీతం (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి అడుగులే అందువారు కృష్ణ పిలుపులు క్రమసంగీతం కరణ వాణిజ్యవార్తలు 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మూరదాన్ కథ వారక గోష్ఠిగానము 7 30 వంద చిత్ర సమీక్ష పి అంజేలు 7 45 (ఎ) వరకు 9-15 కమిలమున వార్తలు 9-30 ఎన్ పి ఎస్ వారాయణన్ 10 (ఎ) వరకు 10-30 మూగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగువార్తలు 7-15 తెలుగువార్తలు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7 20 పి హెచ్ సత్యనారాయణరావు 7 50 ఎం ఎస్ రామారావు 8 అంగ్లమున వార్తలు 8-15 హిందీపాఠము 8 30 శాస్త్రీయ సంగీతం ఆర్ వి బోనాపార్ 8 45 తుమ్రీ మాస్టర్ దివాకర్ బేగం

మ॥ 12-30 కథా మాలా (బి) 1 సాక్ సంగీత (బి) 1-10 గేయమాల (బి) 1-30 అంగ్లమున వార్తలు 1-40 పి కె కట్టమ్మాన్ (బి) 1 50 తెలుగున వార్తలు

సా॥ 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 కథా ఆర్ వి బోనాపార్ 6-30 తుమ్రీదాద్రా శీనాక్ బేగం 6-45 గ్రామసీమ అప్పనపల్లి 7 తెలుగున వార్తలు 7-15 గ్రామ సీమ బ్రహ్మానంది నాటక రచన మునిమాణిక్యం వర సంగీతాలు విశేషాలు మార్కెట్ రచన వాణిజ్యవార్తలు 8-15 ఎం పాపారావు పాపిత్యం గుడిపాటి వెంకటరత్నం మ్యూజింగ్స్ నుండి ఎలక్ట్రికల్ రికార్డింగ్ 8 30 శాస్త్రీయ సంగీతం ఆర్. వి బోనాపార్ 8 45 దాద్రాగీత్ జీనాక్ బేగం 9 అంగ్లమున వార్తలు 9 15 హిందీలో వార్తలు 9 30 శాస్త్రీయ సంగీతం 10-15 మూగింపు

తాటిబెల్లం

మద్రాసు, ఆగస్టు 4 1951 జూలై 1 వ తేదీనుంచి 1952 మార్చి 31 వ తేదీవరకు తాటిబెల్లం అభివృద్ధి ప్రణాళికను అమలుచేయ్యడానికి మద్రాసు ప్రభుత్వంవారు నుంజూరు చేశారు.

జిల్లా బోర్డుల సంస్కరణ

మద్రాసురాష్ట్ర జిల్లాబోర్డు అధ్యక్షుల మండలి సూచనలు

కాకినాడ, ఆగస్టు 1. మద్రాసు రాష్ట్రంలోని జిల్లాబోర్డు అధ్యక్షుల మండలి కార్యవర్గ సమావేశం ఇక్కడ నిన్న ఎ. కె పలనిస్వామిగౌండర్ గారి అధ్యక్షతను జరిగింది జిల్లాబోర్డు అనుభవాన్ని పెంచుటకు ఏర్పడ్డ ప్రత్యేక సంఘంవారు పంపిన ప్రశ్నావళికి వీరు చిత్తశుద్ధి సమాధానాలు తయారుచేశారు జిల్లాబోర్డుల నిర్మాణ కార్యక్రమాలను గూర్చి మండలివారు దీనిని అభిప్రాయాలు కలిబుచ్చారు.

జిల్లాబోర్డుల పరిపాలనను మార్చాలని ప్రయత్నించేముందు పరిస్థితులలో వచ్చిన మార్పులను ముఖ్యంగా గమనించి, తదనుగుణంగానే సంస్కరణలకు పుపక్రమించాలి. ప్రస్తుతంలో జిల్లాబోర్డుల నిర్మాణంలో కాని పరిపాలనలో కాని మార్పు లేదనీ అత్యావసరం కాదు. తాలూకాలకు తగినన్ని అధికారాలు, ఆదాయాలు, నిర్దేశించి హెచ్చు స్వేచ్ఛ కలిగి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలుగా రూపొందాలి ప్రభుత్వానికి జిల్లాబోర్డుల పరిపాలన విషయంలో వుండగల జోక్యము లేదు, పరిశీలనవ్యవస్థలకు అడ్డుగలవు నిర్దిగా వుండాలి. జిల్లాబోర్డుకు, పంచాయితీలకు పనులు మరి సంస్థాపుండవలసిన అవసరం లేదు. పంచాయితీలు ఆయా గ్రామాలకు స్థానికమైనవనూర్లు మరుసు, మరుగులు పనులు, వీధి దీపాలు మొదలైనవాటి విషయంలో మాత్రమే కృషిచేస్తూ మిగిలిన అన్ని కార్యకలాపాలు జిల్లా బోర్డు వారికి అప్పగిస్తే ప్రతివిషయాన్ని జిల్లాస్థాయిలో అమలు జరుపవచ్చు

కాపనసభ ఎన్నికలకు గాను తయారైన వోటర్ల జాబితాలను ఆధారంగా తీసుకొని జిల్లా బోర్డు ఎన్నికలు జరిగేలా ప్రస్తుతవద్దతి నే యికమాదటకూడా అవలంబింపవచ్చు కాని కాపన సభ్యులకు జిల్లాబోర్డు సభ్యత్వాలుకూడా యీయరాదు అవిధంగానే జిల్లా అధికారులను జిల్లాబోర్డులలో ప్రవేశపెట్టరాదు జిల్లాబోర్డు సభ్యుల సంఖ్యలలో కొనే వారి ఆర్హతల విషయంలో కానీ మార్పులు చేయవలసినంతఅవసరం ఏమీ లేదు స్త్రీలు, యూరోపియన్లు, మహమ్మదీయుల కోసం ప్రత్యేకంగా స్థానాలు కేటాయించకపోతే అవసరమే లేదు కాకపోతే నిమ్నజాతులు, షెడ్యూల్డు తెగవులు వారికిమాత్రం ప్రత్యేక స్థానాలు వుంచవచ్చు పాధ్యమైనంత వరకు ఒక్కొక్క రెవిన్యూ ఫీర్కా ఒక నియోజక వర్గంగాఎంచి జిల్లాబోర్డు యెన్నికలు జరపాలి. ఎన్నికైనవారు ఫీర్కాలు వుంటే అందరు జిల్లాబోర్డుసభ్యులు వుంటేటట్లుచూడాలి

మద్రాసు జిల్లాబోర్డుల చట్టంలోని 112-వ సెక్షన్‌కు అనుసరించి దత్తమైన అధికారాలేకాక జిల్లాబోర్డులకు, ఫీర్కా అభివృద్ధి, హరిజనాభ్యుదయం, వ్యవసాయాభివృద్ధి, (పశువైద్యంతో సహా) పశు సంపదభివృద్ధి, గ్రామప్రాంతాలలో నీటిసరఫరా కార్యక్రమం, కుటీర పరిశ్రమలు, రాకపోక సౌకర్యాలు, మతాదాయ ధర్మాదాయ సంస్థలు యీ శాఖలలో కూడా కృషిచేసే అధికారం వుండాలి ఇట్టిమార్పులవల్ల ఒకటికి ఒకటికి మించిన శాఖలు వ్యయం చేయటం, ఒకేపనికి ఇద్దరుపూనుకోవటం మొదలైన అవస్థాలుతొలగిపోయి, ముఖ్యంగా హరిజనసేవ, ఫీర్కా అభివృద్ధి కార్యక్రమాల వంటివానిలో ఎంతో పాదుపు చేయటానికి, కార్యక్రమాన్ని ఎంతో నిర్విఘ్నంగా అమలుజరుపటానికి ఎక్కువ అవకాశం ఏర్పడుతుంది.

జిల్లా అవార్డు సంఘం, జిల్లా ఫీర్కా అభివృద్ధి సంఘం, జిల్లా మద్యనిషేధ సంఘం అనేవి అనవసరపు సంఘాలు ఈ సంఘాలు చేయగల కార్యక్రమ నిర్వహణ భారాన్ని ప్రజలెన్ను కొన్న ప్రతినిధులతో వ్యవహరిస్తున్న జిల్లా బోర్డులకు సురక్షితంగా అప్పగించవచ్చు. ఆయాశాఖల అధికారులను జిల్లాబోర్డులతో సహకరించేటట్లు చేస్తేచాలు

ప్రస్తుతం జిల్లాబోర్డులు ప్రాథమిక, వున్నతి పాఠశాలల నిర్వహణలో అనుసరించే పద్ధతులు పరిశీలిస్తే గ్రామప్రాంతాలలో వున్న పాఠశాలల నిర్వహణా పంచాయతీల పరంగా వున్నప్పటికంటే జిల్లాబోర్డుల అధీన పైచదువుశాలలుచిట్టిపిట్టం చేసేందుకు ఎక్కువ అవకాశాలు వున్నాయి ప్రాథమిక, మాధ్యమిక, వున్నతి విద్యలలో ప్రజలకు సమాన అవకాశాలు కల్పించే బాధ్యతను జిల్లా కంతటికి పూర్తిబాధ్యమైన అధికార సంస్థకు అప్పగించటం సబబు ముఖ్యంగా ప్రాథమిక విద్య విషయంలో జిల్లా కంతటికి యీ కార్యక్రమాన్ని అమలు జరిపించే అధికారం జిల్లాబోర్డుకు తప్ప మరి ఏ యితర సంస్థకూ వుండరాదు. క్రొత్త స్కూళ్ళను తెరవటానికి గానీ వాటిని నిర్వహించటానికి గానీ ప్రస్తుతం జిల్లాబోర్డులు ఏ పద్ధతుల పనులను అనుసరిస్తున్నాయో అదేపద్ధతికి యిక పై కూడా కొనసాగాలి కాని, మధ్యలో కాబూకాని విద్యాసంఘమని కాని, జిల్లా విద్యాసంఘమని కాని ఏమీ సృష్టించి పనిచేయరాదు

జిల్లాబోర్డు పరిపాలనను మార్చాలని ప్రయత్నించేముందు పరిస్థితులలో వచ్చిన మార్పులను ముఖ్యంగా గమనించి, తదనుగుణంగానే సంస్కరణలకు పుపక్రమించాలి. ప్రస్తుతంలో జిల్లాబోర్డుల నిర్మాణంలో కాని పరిపాలనలో కాని మార్పు లేదనీ అత్యావసరం కాదు. తాలూకాలకు తగినన్ని అధికారాలు, ఆదాయాలు, నిర్దేశించి హెచ్చు స్వేచ్ఛ కలిగి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలుగా రూపొందాలి ప్రభుత్వానికి జిల్లాబోర్డుల పరిపాలన విషయంలో వుండగల జోక్యము లేదు, పరిశీలనవ్యవస్థలకు అడ్డుగలవు నిర్దిగా వుండాలి. జిల్లాబోర్డుకు, పంచాయితీలకు పనులు మరి సంస్థాపుండవలసిన అవసరం లేదు. పంచాయితీలు ఆయా గ్రామాలకు స్థానికమైనవనూర్లు మరుసు, మరుగులు పనులు, వీధి దీపాలు మొదలైనవాటి విషయంలో మాత్రమే కృషిచేస్తూ మిగిలిన అన్ని కార్యకలాపాలు జిల్లా బోర్డు వారికి అప్పగిస్తే ప్రతివిషయాన్ని జిల్లాస్థాయిలో అమలు జరుపవచ్చు

కాపనసభ ఎన్నికలకు గాను తయారైన వోటర్ల జాబితాలను ఆధారంగా తీసుకొని జిల్లా బోర్డు ఎన్నికలు జరిగేలా ప్రస్తుతవద్దతి నే యికమాదటకూడా అవలంబింపవచ్చు కాని కాపన సభ్యులకు జిల్లాబోర్డు సభ్యత్వాలుకూడా యీయరాదు అవిధంగానే జిల్లా అధికారులను జిల్లాబోర్డులలో ప్రవేశపెట్టరాదు జిల్లాబోర్డు సభ్యుల సంఖ్యలలో కొనే వారి ఆర్హతల విషయంలో కానీ మార్పులు చేయవలసినంతఅవసరం ఏమీ లేదు స్త్రీలు, యూరోపియన్లు, మహమ్మదీయుల కోసం ప్రత్యేకంగా స్థానాలు కేటాయించకపోతే అవసరమే లేదు కాకపోతే నిమ్నజాతులు, షెడ్యూల్డు తెగవులు వారికిమాత్రం ప్రత్యేక స్థానాలు వుంచవచ్చు పాధ్యమైనంత వరకు ఒక్కొక్క రెవిన్యూ ఫీర్కా ఒక నియోజక వర్గంగాఎంచి జిల్లాబోర్డు యెన్నికలు జరపాలి. ఎన్నికైనవారు ఫీర్కాలు వుంటే అందరు జిల్లాబోర్డుసభ్యులు వుంటేటట్లుచూడాలి

ఈ సమావేశంలో తూర్పు గోదావరి, అనంతపురం, దక్షిణ కనరా, రామనాడ్, నీలగిరి, చెంగల్పట్టుజిల్లా బోర్డుల అధ్యక్షులు ఎం. వరదప్ప, కె వి వేమారెడ్డి, వి ఎం హెగ్డే, ఎస్. ఒ ఎస్ పి. ఒడయప్ప, ఎన్ ఎం లింగం, వి కె రామస్వామి మొదలియారీ గార్లు పాల్గొన్నారు

మదరాసు, ఆగస్టు 3 చీపాకు అతిథి గృహంలో రు 70 వేలు పెట్టి మరొక విభాగం కట్టాలని ప్రభుత్వంవారు ఆలోచిస్తూ వున్నారు అసెంబ్లీ భవనం తయారైనప్పుడు గవర్నమెంటు హౌస్‌లోని అతిథి గృహాన్ని అసెంబ్లీ కార్యాలయానికి తీసుకుంటారు కనుక అతిథి గృహాన్ని మూర్చే ఉద్దేశ్యాన్ని నిరమించుకున్నట్లు తెలుస్తోంది.

జమీందారీల రద్దు

అడ్వాన్సు పరిహారం డిపాజిట్లు

మదరాసు, ఆగస్టు 5. జమీందారీల రద్దు చట్టం సెక్షన్ 1 (4) క్రింద మరికొన్ని జమీన్, లోపాయకారీ ఎస్టేట్లను జనవరి 8 జనవరి 12, జనవరి 20, జనవరి 31 తేదీలలో పరిపరచుకున్నట్లు ప్రకటించబడింది కాని వీటిలో కొన్నింటిని హైకోర్టువారి 145 సెక్షన్ వల్ల స్వాధీనపరచుకోలేదు సెటిల్ మెంటు డైరెక్టరు సెక్షన్ 54(ఎ) (1) క్రింద పరిపరచుకున్న ఎస్టేట్లకు చెల్లించవలసిన అడ్వాన్సు పరిహార మొత్తమును మరుగుగుగ్రేక్కు చేల్చాలని భూస్వాములు పొగుబడిలయ్యే భూమి సంతా స్వంతగ్రామతమని చెప్పేందువలన గాని లేదా చట్టము పనిపరిచిమిపోయి యింపులుపోగా కొట్టి ఎస్టేట్లకు పరిహార మొత్తం 'సదరాత్'గ తేలింది. కొన్ని కేసులలో అడ్వాన్సు పరిహారం యావత్తూ ప్రభుత్వ బకాయిలు క్రింద జమకట్టుకున్నారు ఇదిపోగా మిగిలిన వాని సందర్భంలో సెటిల్ మెంటు డైరెక్టరు ప్రభుత్వమునకు కాకపోతే హక్కు, పెన్షనులు వగైరాలతో సరిమినహాయించి తీ క్రింది మొత్తములను అడ్వాన్సు పరిహారంక్రింద ట్రెజ్యురీ బిల్ బద్ద డిపాజిటు చేశారు.

1951 జూన్ 30 న నిజయజమరం ట్రెజ్యురీ బిల్ బద్ద డిపాజిటు చేసిన మొత్తాలు:

జిల్లా	మొత్తం పరిహారంలో సగభాగం	ప్రభుత్వ బకాయిలు క్రింద మినహాయించిన సంగం మొత్తం	అడ్వాన్సు పరిహారం క్రింద జిపాజిటు చేసింది
చిత్తూరు	1,57,927	29,321	1,37,706
నెల్లూరు	14,480	589	13,891
గుంటూరు	7,868	—	7,868
తూర్పుగోదావరి	4,522	—	4,522
కృష్ణా	5,224	222	5,002
విశాఖపట్నం	4,91,481	1,12,354	3,79,077
శ్రీకాకుళం	19,08,209	4,82,017	14,26,192
మొత్తం	25,88,706	6,24,453	19,64,253

పైన ఉదహరించిన తరగతుల ఎస్టేట్ల వివరాలను 1951 జూలై 24 వ తేదీ గెజెటులో ప్రకటించారు

రాష్ట్రంలో పెట్రోలు నిలవల స్థితి

సంతృప్తి కరంగానే వుంది

మదరాసు, ఆగస్టు 4 రాష్ట్రంలో పెట్రోలు నిలవల పరిస్థితి సంతృప్తి కరంగానే ఉందని యీవారో తుదరాసు ప్రభుత్వ ఉన్నతోద్యోగి తెలిపాడు అయినప్పటికీ పెట్రోలును అవసరంగా వ్యయపరచకుండుటకు గాను ప్రభుత్వోద్యోగులు మోటారు కారులలో దీర్ఘ ప్రయాణములను పాధ్యమైనంత వరకు మానాలని ప్రభుత్వం సలహా నొసగియున్నదని కూడా తెలుపబడుతోంది పంజాబు, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలందు పరియైన రవాణా సౌకర్యాలు లేని కారణముగా అక్కడ పెట్రోలు సప్లయి స్థితి కొంత క్లిష్టంగా నుందని తెలుస్తోంది మన రాష్ట్రంలో మాత్రం నూనె కంపెనీలవారు ముందు జాగ్రత్తతో కావలసిన నిలవలను పెట్టుకొని యున్నారు

లేబెల్సు వగైరాల అక్రమ ముద్రణ

మద్రాసు, జూలై 31 మద్రాసు వాచర్ మన్ పేటలోని కాజ్ మహల్ లీడీ ఫ్యాక్టరీ ప్రొప్రయిటర్లు మెస్సర్సు సయ్యద్ ఖాదర్, పీడారియర్ కోయిల్ పిధి, (జార్జిటౌన్) 16 వ నెంబరు భవనముందున్న "పాప్యులర్ ప్రొడక్ట్" లో లేబెల్సు, రాపర్లు అక్రమంగా ముద్రింపబడుతున్నవని ఫీర్యాదుచేయగా, సిటీ ప్రెసిడెన్సీ మేజస్ట్రీటుఆట్టి లేబెల్సు వగైరాలను పోలీసువారు పట్టుకొనవలసినదిగా వారంటు జారీ చేశారు పోలీసులు వెదుకగా అక్రమంగా ముద్రింపబడిన లేబెల్సు, వాటి ముద్రణకోసం తయారు చేయబడిన బ్లాకులు వగైరా దొరికినవి ఐ. పి సి 483, 485 సెక్షన్లక్రింద కేసు రిజిష్టరు చేయబడినది

ఆంధ్ర ప్రజాపార్టీ

మద్రాసు, ఆగస్టు 2 మద్రాసుజిల్లా కిసాన్‌మజ్దూర్ ప్రజాపార్టీ కార్యకర్తల కార్యవర్గాన్ని స్థాపించేందుకు ఈ 7 వ గవర్నమెంటు హౌస్‌లోని తమ యింట ప్రజాపార్టీ కానుభూతి పరుల సమావేశం జరుగనున్నట్లు టంగుటూరి ప్రకాశంగారు ప్రకటిస్తున్నారు

ఆత్మహత్యా ప్రయత్నం

అంబాలా, ఆగస్టు 3 ముసలితల్లినీ, వ్యాధిగ్రస్తుడై బాధపడుతున్న అన్నగారి కుటుంబాన్నీ పోషించలేకయూ లాన్ అనే ఒక పుర్రవాడు ఇక్కడ ఆత్మహత్య చేసుకొన ప్రయత్నించాడు వారిని పోషించటానికి ఉద్యోగమేమీ దొరకనందువల్ల ఈ పుర్రవాడు బల్లమందు మింగి ప్రాణం తీసుకొనటానికి ప్రయత్నించాడు

కాని ఇతనిదులు వెంటనే కనిపెట్టి ఆస్పత్రిలో చేర్పటంవల్ల బతికి బయటపడ్డాడు కాని, అధికారులు వెంటనే ఆత్మహత్యా ప్రయత్నానేరాన్ని మోపారు అంబాలా కంటోన్మెంట్ మేజిస్ట్రీటు దీనిని విచారించి పుర్రవాడికి కోర్టు లేచేవరకూ శిక్షను విధించారు

పుర్రవాడికి వెంటనే ఉద్యోగం చూపించ వలసిందని కోరుతూ, తీర్పు ప్రతిని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి అధికారికి కూడా మేజిస్ట్రీటుఉత్తర్వు పంపించారు.

వచ్చే పార్లమెంట్ సమావేశం

హిందూ న్యాయశాస్త్ర బిల్లుకు అగ్రస్థానం

44 బిల్లులు చర్చించే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 ఆగస్టు 6 వ తేదీన ప్రారంభమయే పార్లమెంట్ సమావేశాల్లో హిందూ న్యాయశాస్త్ర సవరణ బిల్లు మళ్ళీ ప్రతిపాదించబడుతుంది దానిని త్వరలోనే ఆమోదించాలని ప్రధాని నెహ్రూ అఖిలభారత కాంగ్రెసు సంఘానికి సమర్పించిన నివేదికలో పేర్కొనడం జరిగింది.

అధ్యక్షుడు తన ప్రారంభోపన్యాసంలో తీబిల్లును తప్పనిసరిగా సమావేశంలోనే ఆమోదించ వలసినదిగా పార్లమెంటును కోరగలరని తెలుస్తున్నది. తన పదవీ కాలంలోనే దానిని ఆమోదింప చేయటానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేయగలరని తెలుస్తున్నది

ప్రస్తుత ఏ.కా.ప్లు పట్టి పార్లమెంటు తీ బిల్లుకు 80 సవరణలను ప్రత్యేకిస్తుందనీ, కాబ్యాంగ సవరణ బిల్లుమీద చర్చించిట్లుగా పార్లమెంటు కాంగ్రెసుపార్టీ ప్రతి రోజూ సమావేశమై వివిధ సవరణల మీదను నిర్ణయాలు చేసి త్వరగా ఆమోదం జరిగేట్టు చేస్తుందని తెలుస్తున్నది. అధ్యక్షుని ప్రారంభోపన్యాసం తప్ప ఇతర కార్యక్రమాలేమీ ఉండవు

ఎకెండాలో ఉన్న బిల్లులు ఆరు పంజాబులో రాజ్యాంగ పురద్దు మీద ప్రతిపాదించ బడ్డ తీర్మానం ఒకటి, ఆగస్టు 7, 8 తేదీల్లో చర్చించబడతాని కార్మిక సంబంధాల బిల్లు చివరికి చర్చించబడుతుంది

1952 జనవరిలో ఎన్నికలు జరగాలన్న నిర్ణయం బడ్జెట్ ప్రతిపాదనలో కొంచం చిక్కు తెచ్చి పెట్టినది ఫిబ్రవరి 28 వరకే బడ్జెట్ ప్రతిపాదన జరగవలసి ఉన్నది కాని ఇప్పటికే కొత్తపార్లమెంట్ ఏర్పాటు కాదు కనుక ప్రస్తుత పార్లమెంట్ నే సమావేశపరచి బడ్జెట్‌ను ఆమోదింప చేయవచ్చును కాబ్యాంగాన్నను సరించి కొత్తపార్లమెంటు పూర్తిగా ఏర్పడే వరకూ ఇప్పటి దే వ్యవహరించవచ్చును కేవ తేదీన ప్రారంభమయే సమావేశంలో 44 అధికారబిల్లులు -అందులో 20 కొత్తవి- చర్చించ బడతాయని తెలుస్తున్నది.

నెహ్రూ స్టూడియో కార్మిక తగాదా

పారిశ్రామిక కోర్టు తీర్పు

మదరాసు, ఆగస్టు 5 జీతములు, కరువుభత్యం 1950 సం॥మునకు బోనుసుల సందర్భమున నెహ్రూ స్టూడియోల యజమానులు, కార్మికులకు వచ్చిన తగాదా పరిష్కారం నిమిత్తం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు పంపబడింది ట్రిబ్యునల్ విచారణ చేసి ఈ క్రింది శిక్షాస్సులు చేశారు. జీతాలు ఈ విధంగా వుండాలి. (1) పాకీవారు, ఊడ్చేవారు, గడ్డి కోసేవారికి రు 26-1-85 లు (2) లోటుకూలీలు, కాపలావాళ్లు, రంగులు వేయుట, కొండ, కమేరా, వడ్రం, అచ్చులు పోయుట పనులలో పహాయకులకు, దీపాలమోయు కుర్రవాళ్లకు రు 30-2-50 లు (3) రంగులవేయు ఆపిస్టెంటుకు రు 40-2/8/0-60 లు (4) స్పేర్ పెయింటర్ రెండవ తరగతి వడ్రంగికి రు 50-8-80 (5) మొదటి తరగతి వడ్రంగికి రు 70-4-110 లు (6) మోల్డరు (అచ్చులు తీసే పని వారు) తెరలకు రంగువేసేవారికి రు 90-5-125 లు

ఈ జీతాలను 1951 మార్చి 31 నుండి వారివారి సీనియారిటినిబట్టి నిర్ణయించాలి

రు 40 లోపు జీతం గలవారికి రు 27-8-0 రు 40 లకు మించి జీతం గలవారికి రు 32-8-0 మార్చి 30 నుండి ఇవ్వాలి. 1950 కి లోపకు ఏమీ నిర్ణయ అవసరంలేదు ఈ తీర్పు ప్రకటించబడిన 30 రోజుల్లోగా అమల్లోకి వస్తుంది

ఫాక్టరీలచట్టంక్రింద కేసు

జెమిని స్టూడియోను ఫాక్టరీగ ప్రకటించి డైరెక్టర్ విభాగంలో పనిచేయు వారిని ఫాక్టరీలచట్టంక్రిందకార్మికులుగ నిర్ణయించాలని చీఫ్ ప్రసిడెన్సీ మాజిస్ట్రీటు జారీచేసిన పుత్తర్వు అమలును నిలుపుచేస్తూ న్యాయపంచాయితీ అయ్యర్ తీర్పు ఇచ్చారు

కొన్ని నివేదికలు వగైరాలను సరిగా వుంచలేదనీ, పనివేళలు వగైరా సందర్భమున నియమములకు సరిగా పాటించలేదని అస్టూడియో మేనేజరును ఫాక్టరీ చట్ట నిబంధనల క్రింద ప్రాసిక్యూటు చేశారు మేనేజరుకు రు 250 లు శిక్షకూడా వేశారు. కాని మీద మేనేజరు హైకోర్టులో అప్పీలు దాఖలుచేసుకున్నాడు సదరు అప్పీలు పరిష్కారం అయ్యే వరకు చీఫ్ ప్రసిడెన్సీ మాజిస్ట్రీటు పుత్తర్వు అమలుజరుగకుండా పుత్తర్వు ఇవ్వించగోరాడు. న్యాయమూర్తి పుత్తర్వు అమలును నిలుపుచేస్తూ అప్పీలును దాఖలు చేసుకున్నారు. పిటిషనర్ తరపున శ్రీ వి. సి గోపాలరత్నం, టి సౌందరరాజన్, ప్రభుత్వం తరపున శ్రీ గోవిందస్వామిశాస్త్రి పనిచేశారు